
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

తెలుగు-వెలుగు
జిల్లా, మండల స్థాయి నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
96428 44456 | 97050 43131

ఆదివారం డిసెంబర్ 14 2025 | సంపుటి :03 | సంచిక :164 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# తిరువనంతపురంలో కాషాయ జెండా



## కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
## 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ
## కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని
## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన
## పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. 2లో

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

### దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక



2లో

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

### భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం



2లో

వాషింగ్టన్,: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు.

# ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం



2లో..

## మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి స్టేడియం చేరుకున్న రాహుల్, రేవంత్ రెడ్డి

## మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సిఎం రేవంత్



2లో..

# అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

## 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం

రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు.వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది.



2లో

# ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

### భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు
### ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



2లో

అమరావతి, ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు.

# బీమా డబ్బులు కోసం హత్యలు

### మొన్న కరీంనగర్..ఇప్పుడు అనకాపల్లి మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు



2లో

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య



2లో

ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

# విశాఖపట్టణం అభివృద్దిక పెద్దపీట

### 9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు
### వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్
### మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి



2లో

# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

### ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




2లో

# కమలానికి నాథుడేడి

తెలంగాణకు చెందిన పార్టీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంత గుస్సా ఎందుకయ్యారు? ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీల స్థాయికి ఎదిగిన భారతీయ జనతా పార్టీ తెలంగాణలో క్రమంగా ఎందుకు చతికిలపడుతోంది? ఇక అధికారంలోకి రావడమే తరువాయి అని తలపోసిన పార్టీ అగ్రనేతలకు తత్వం బోధపడిందా? లోపం పార్టీ రాష్ట్ర నాయకుల్లోనే కాకుండా కేంద్ర నాయకత్వంలో కూడా ఉందా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం లభిస్తోంది. తెలంగాణలో కొంత కాలంగా పార్టీ చల్లబడుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. కారణం ఏమైనప్పటికీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ కరిజ్మా కారణంగా అధికార కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది సీట్లు గెలుచుకుంది. ఆ తర్వాత నుంచి పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా తయారైంది. ఇందుకు పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయాలు కొంత కారణం కాగా, పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణం. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో పాల పొంగుపై నీళ్లు చల్లినట్టయింది. సదరు పరిణామం ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచుకోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. పటిష్ఠమైన కేడర్ ఉండేది. ఏ ఎన్నికలు జరిగినా గట్టి పోటీ ఇచ్చేది. కానీ కొన్ని రోజుల క్రితం జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఏకంగా డిపాజిట్ కోల్పోయారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వానికి తత్వం బోధపడింది. రెండేళ్ల క్రితం వరకు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితిని వెనక్కు నెట్టి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలని పార్టీ అగ్రనేతలు తలపోశారు. ఈ నేపథ్యంలోనే భారత రాష్ట్ర సమితి నుంచి వచ్చిన పొత్తు ప్రతిపాదనను తిరస్కరించారు. ప్రాంతీయ పార్టీలు బలపడకూడదన్న పార్టీ విధానానికి అనుగుణంగా బీఆర్ఎస్ చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను సైతం తిరస్కరించారు. అయితే అంతర్గత కుమ్ములాటలతో పార్టీ బలహీనపడుతున్న విషయాన్ని బీజేపీ కేంద్ర నాయకత్వం గుర్తించలేకపోయింది. అదే సమయంలో భారతీయ జనతా పార్టీతో పొత్తుకు భారత రాష్ట్ర సమితి సిద్ధపడిందని, ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఎప్పుడైనా కుదరవచ్చు అన్న ప్రచారం విస్తృతంగా సాగింది.

ఈ పరిణామాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాల్సిన తెలంగాణ బీజేపీ నాయకత్వం అక్కడ కూడా విఫలమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున ఈ ప్రచారం వల్ల లబ్ధి పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా భారత రాష్ట్ర సమితి వివిధ కార్యక్రమాలు చేపట్టింది. మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి పొత్తులు ఉంటాయా లేదా అన్నది పట్టించుకోకుండా సొంతంగా తన కాళ్ల మీద నిలబడడం కోసం భారత రాష్ట్ర సమితి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. పార్టీ అధినేత కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై పలు ఊహాగానాలు ఉన్నప్పటికీ లెక్క చేయకుండా కేటీఆర్, హరీశ్ రావు ద్వయం పార్టీని ముందుకు నడిపించే బాధ్యత చేపట్టారు. కేసీఆర్ ఆరోగ్యం దెబ్బతినడం భారతీయ జనతా పార్టీకి కలసి వచ్చే అంశమే. అయినప్పటికీ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తమకు అందివచ్చిన అవకాశాన్ని కూడా వదులుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అని వ్యంగ్యంగా అంటూ ఉంటారు. భారతీయ జనతా పార్టీలో అలా ఉండదని, ఆ పార్టీ క్రమశిక్షణకు మారు పేరని భావిస్తారు. అయితే తెలంగాణలో బీజేపీ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా తయారైంది. కాంగ్రెస్ నాయకుల వలే బహిరంగంగా ఒకరినొకరు విమర్శించుకోకపోయినా అంతర్గతంగా కత్తులు దూసుకోవడం మొదలెట్టారు.

# ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

మొదటి పేజీ తరువాయి

ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌలిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు. పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

మొదటి పేజీ తరువాయి

తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

మొదటి పేజీ తరువాయి

అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు వారందరికీ పునరుద్ధరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

మొదటి పేజీ తరువాయి

భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు.

సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# బీమా డబ్బలు కోసం హత్యలు

మొదటి పేజీ తరువాయి

అనకాపల్లి, ఈ మధ్య బీమా డబ్బుల కోసం సునాయాసంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల ఉమమడి కరీంనగర్ జిల్లాలో సొంత అన్నను చంపి ప్రమాదంగా చిత్రీకరించాడో తమ్ముడు. అయితే బీమా సొమ్ముకోసం చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరోటి జరిగింది. బీమా డబ్బుల కోసం సొంత మామనే అల్లుడు, మనవడు కలిసి హత్య చేసి, అనంతరం రోడ్డు ప్రమాదంగా దీన్ని చిత్రీకరించాలని చూశారు. అయితే పోలీసులు ఈ కేసును చాకచక్యంగా ఛేదించి హత్య కేసుగా నిర్ధరించారు. దారుణానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో ఈనెల 9న కుర్రు నారాయణమూర్తి(54) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహంపై ఉన్న గాయాలు చూసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నారాయణమూర్తి పేరుమీద ఆరు నెలల క్రితం వివిధ కంపెనీల్లో రూ. 1.08 కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నట్టు గుర్తించారు. అతను చనిపోతే బీమా సొమ్ము తమకు వస్తుందని భావించిన అల్లుడు సుంకరి అన్నవరం, మనవడు సుంకరి జ్యోతి ప్రసాద్ కలసి నారాయణమూర్తిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న ఎల్ఐసీ ఏజెంట్ భీముని నానాజీ, హత్యలో పాల్గొన్న అగ్రహారపు తాతాజీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును ఛేదించిన కసింకోట సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ లక్ష్మణరావులను డీఎస్పీ అభినందించారు.

# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం, ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సిఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

స్టేడియంలో రాహుల్, ప్రియాంక కూతురు, కొడుకు

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

# ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం

హైదరాబాద్,హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.

# నేను ఈ స్థాయిలో ఉండటానికి వాళ్లే కారణం: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయురాలు మంజుల, అధ్యాపకులు, మంత్రి నారాయణ, రాజిరెడ్డి కారణమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఫాదర్లను సత్కరించారు.

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

# విశాఖపట్టణం అభివృద్ధిక పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్టణం విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‌'ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

# దోమడుగు లో పొల్యూషన్ టెర్రరిస్ట్...!!

- సీఎం జర చూడండి...
- రసాయన వ్యర్థ జలాలు చెరువులో...
- ప్రజా ప్రతినిధులు, అధికారుల మద్దతు!



**తెలుగు వెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
సంగారెడ్డి జిల్లా దోమడుగు గ్రామంలో నల్లకుంట చెరువు పూర్తిగా గులాబీ రంగులోకి మారింది. విషపూరిత రసాయన వ్యర్థ జలాలు చెరువులో కలిశాయి. ఈ గ్రామంలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి. చెరువు నీళ్లను తాగిన పశువులు మృత్యువాత పడుతున్నాయి. ఇవే నీళ్లతో పంటలు పండించుకోవాల్సిన దురవస్థ ప్రజలది. వరిచేలోకి దిగితే శరీరమంతా దద్దుర్లు వస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

హెటిరో కంపెనీ ఈ చెరువులోకి విషపూరిత జలాలను వదిలిందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలుగు నెలలుగా పోరాటం కొనసాగిస్తున్నారు. కాలుష్యకారక కంపెనీని మూసివేయాలన్నదే వారి డిమాండ్.

ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా మంత్రి ఎవరు కనీసం ఆ గ్రామానికి వెళ్లలేదు. కలెక్టర్, ఆర్డీవో... చివరకు పీసీబీ అధికారి కూడా నల్లకుంట చెరువును పరిశీలించలేదు.

తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలు మొదలు సీఎం కార్యాలయం వరకు వెళ్లి స్థానికులు తమ గోడు వినాలని, సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటూనే ఉన్నారు. అయినా ఎవరూ ఈ సమస్య విషయంలో స్పందించడం లేదు.

గత ఆగస్టు నెలలో పీసీబీ జూనియర్ అసిస్టెంట్ వచ్చి, నల్లకుంట చెరువు నుంచి నీటి శాంపిల్స్ సేకరించారు. ఇప్పటివరకు ఆ రిజల్ట్స్ కూడా ఇవ్వలేదు. గులాబీ రంగులోకి చెరువు నీళ్లు ఎందుకు మారాయి అనే విషయం కూడా వాళ్ళు చెప్పడం లేదనీ స్థానికుల ఆరోపిస్తున్నారు. చివరకు కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సాగుతున్న పోరాటాన్ని నిర్వీర్యం చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎస్సై కలిసి కంపెనీ ప్రతినిధిని పిలిపించారు. రైతులకు ఎంతో కొంత చెల్లిస్తామని బేరసారాలకు దిగారు.

ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు.. వారి సమస్యను పరిష్కరించాల్సింది పోయి, పర్యావరణానికి తీవ్ర నష్టం చేస్తున్న వారిని శిక్షించాల్సింది వదిలి, కంపెనీ నుంచి డబ్బులు ఇప్పిస్తామంటూ దళారుల అవతారం ఎత్తారు.
ఇంతకుమించిన దారుణమైన విషయమేముంటుంది.
పరిశ్రమలు పెట్టుకోండి.. అడవులను, చెరువులను, ప్రకృతి వనరులన్నింటినీ నాశనం చేయండి. మేము మీకు మద్దతుగా ఉంటాం" అన్నట్లుగా పొల్యూషన్ టెర్రరిస్టులకే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం, ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకుంటున్న అధికారులు పనిచేస్తున్న తీరు అత్యంత ఆందోళనకరం.

# శబరి యాత్రకు బయలుదేరి వెళ్లిన దుర్గ ప్రసాద్ రావు, మిత్ర బృందం....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి కి చెందిన దుర్గాప్రసాద్ రావు వారి మిత్ర బృందం హర్షవర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,చందు,కామేష్ శ్రీ అయ్యప్ప స్వామి మండల దీక్షను స్వామి పై ఏకాగ్రత భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకుని ఇడుమూడితో శబరి కొండ యాత్రకు కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయం నుండి శనివారం బయలుదేరారు.
ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శబరి కొండ యాత్రకు వెళ్తున్న దుర్గాప్రసాద్ వారి మిత్ర బృందాన్ని కలిసి స్వామి శరణాలు తెలియజేస్తు వారి యాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా విజయవంతంగా పూర్తవ్వాలని అయ్యప్ప స్వామి నిండు దర్శనం కలగాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించారు.

# అధికార కాంగ్రెస్ సర్కార్ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు నచ్చడం వల్లే చేరికలు...

- టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రేవంత్ రెడ్డి సర్కార్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు నచ్చడం వల్లే కాంగ్రెస్ పార్టీలో పలువులు చేరుతున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో భరత్ నగర్ కాలనీ నుండి వివిధ స్వచంద సంస్థల వారు ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ఆధ్వర్యములో బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారిని బండి రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జి బిక్షపతి గౌడ్, నరేందర్ బాబు, సత్య నారాయణ, మధు, వెంకటేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఎంతో బాగుందని వారు ప్రవేశ పెట్టిన పథకాలు చాలా బాగున్నాయని కొనియాడారు. అలాగే కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పిలిస్తే పలికే నాయకులు గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భరత్ నగర్ కాలనీ లో శ్రీ హరి హార క్షేత్ర దేవస్థానం లో కూడా చాలా అభివృద్ధి పనులు పూర్తి చేసిన సంగతి మర్చిపోలినిదని వారు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే కాలని సంక్షేమ కోరకు ఇంకొన్ని పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతూ మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్మయ్య డివిజన్ అద్యక్షులు కె రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దూరి రాము, భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిల్ల వెంకటేశ్ యాదవ్ జనరల్ సెక్రెటరీ నరేష్ కుమార్, బి ర్ నాగేశ్వర్ రావు, కె ఎస్ ఎన్ మూర్తి, వెంకట పతి రాజు,నవాబ్ సాబ్ సంతోష్కుమార్ శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# రాందేవరావ్ ఆసుపత్రి స్టాఫ్ ఫ్రెండ్లీ మ్యాచ్కు క్రికెట్ కిట్లను అందజేసిన బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి,**
కూకట్పల్లి నియోజకవర్గం రాందేవ్ రావు హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా హాస్పిటల్ స్టాఫ్ మధ్య నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ కోసం క్రికెట్ కిట్లను హాస్పిటల్ సిబ్బందికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. హాస్పిటల్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ కె. కమలాకర్, హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఎన్. యోబు వారి సిబ్బందికి శనివారం బండి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాదె శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామీణ పేద విద్యార్థినీ, విద్యార్దులకు ఆర్థిక సహాయం అందజేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్రం లో గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు (2025-2026) కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు అరెకపూడి గాంధీ చేతులమీదుగా ఆమీర్ పేట రాష్ట్ర కార్యాలయంలో అందజేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ యొక్క స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ప్రతీ ఏటా నిర్వహిస్తున్నామని ఇకముందు రాష్టంలో ఉన్న ప్రతీ సంఘం నుండి 5 గురిని ఆర్థికంగా ఆదుకుని ప్రోత్సహించే విధంగా స్థానిక సంఘాలు భాద్యత తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న గ్రామీణ సంఘాల బలోపేతానికి రాష్ట్ర సంఘం చేయూతనిస్తుందని హైదరాబాద్ లో గత ప్రభుత్వం ఇచ్చిన స్థల వివాదం కూడా త్వరలోనే ఒక పరిష్కారం రానున్నదని ఆతరువాత మనం అనుకున్న విధంగా నిర్మాణం చేపట్టి దానినుండి వచ్చే ఆదాయాన్ని మనలోని పేదలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయాలు ఎన్ని ఉన్నా మన ఐక్యత ముఖ్యమని దానిని కాపాడుకోవాలని చైర్మన్ గాంధీ కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, కోశాధికారి డాక్టర్ పునుకొల్లు నాగభూషణం, ఉపాధ్యక్షులు పల్లెంపాటి శివన్నారాయణ, తాళ్లూరు చంద్రమౌలి, సంయుక్త కార్యదర్శి పాతూరి వెంకట రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పినపాక ప్రభాకర్ , తాళ్ళూరి జీవన్ కుమార్, కమిటీ సభ్యులు కాజా కళ్యాణ చక్రవర్తి, చాపరాల శ్రీనివాస దాస్, కంకణాల శివాజీ, ముప్పనేని అప్పారావు, మన పలు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు గ్రామీణ సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. దాతల కు సమాఖ్య ధన్యవాదములు తెలియచేసింది.

# జిహెచ్ఎంసి ఎలక్షన్స్ వస్తున్నాయి,డివిజన్ టిఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా కండి



**తెలుగు వెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మల్లారెడ్డి, సంగా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,అల్లావుద్దీన్ పటేల్, పాల్గొని, బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ లో మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ బలంగా తయారుఅయిందని,శేరిలింగంపల్లి డివిజన్ 3 డివిజన్లుగా విభజన జరగడం వలన 3 డివిజన్లు కూడా బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగినది.త్వరలో జిహెచ్ఎంసి ఎలక్షన్స్ వస్తాయని,డివిజన్ కార్యకర్తలు అందరూ రవి అన్నకు సహాయ సహకారాలు అందించాలని,అందరూ కలిసి కట్టుగా పని వేయాలని కోరడం జరిగినది.
ఈ కార్యక్రమంలో . రవి కుమార్ యాదవ్ వెంకట్ రెడ్డి,సాయి నందన్ ముదిరాజ్,శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్, సంతోష్ ముదిరాజ్, బల్ రాజ్ గౌడ్, గౌస్,అనంత రెడ్డి,

# కూటమి ప్రభుత్వ పాలనలో దీనంగా రైతు పరిస్థితి: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ "సత్తి"




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏ స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారో నేడు ప్రజలందరికీ స్పష్టంగా కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు శనివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక, దళారీ వ్యవస్థకు బలై రైతులు ఆర్థికంగా నలిగిపోతున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని రైతులు వరి బస్తాను సుమారు రూ.250 తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు.ఈ దుస్థితిపై మిల్లర్లను ప్రశ్నించలేని స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉన్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి పేర్కొన్నారు. కార్తీక దీపోత్సవం పేరుతో మిల్లర్ల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లు చేసిన కారణంగానే మిల్లర్లను ప్రశ్నించే ధైర్యం లేక రైతుల బాధలను పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. రైతులు గిట్టుబాటు ధరల కోసం ఆందోళన చెందుతుంటే మరోవైపు వరి సాగుకు అత్యవసరమైన యూరియా కూడా అందించలేని దిక్కుమాలిన స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ధ్వజమెత్తారు.అనపర్తి నియోజకవర్గంలో యూరియా కోసం రైతులు క్యూలైన్లలో గంటలు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.రైతుల ఆవేదన, ఆగ్రహావేశాలు అక్కడ ప్రతిధ్వనిస్తున్నాయని యూరియా కోసం రోజు మొత్తం వేచి ఉండటం వలన రూ.1 వేయి నుంచి రూ.2 వేలు వరకు కూలీ డబ్బులు కోల్పోతున్నారని డాక్టర్ సత్తి పేర్కొన్నారు.అంత కష్టపడి వేచి ఉన్నా, ఎకరానికి ఒక బస్తా మాత్రమే ఇస్తామనే నిబంధన రైతుల సహనాన్ని పరీక్షిస్తోందని, వాస్తవానికి ఒక్కో ఎకరానికి కనీసం నాలుగు బస్తాల యూరియా అవసరం, యూరియా కొరత లేదని ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చెబుతున్నారని అన్నారు యూరియా కొరత. లేనప్పుడు అవసరమైనన్ని బస్తాలు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇవన్నీ చూసి కూడా రైతుల ఆవేదనను వైసీపీ కుట్ర అని చిత్రీకరించడం ఎమ్మెల్యే అవివేకానికి, నీచ స్వభావానికి నిదర్శనం అంటూ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మానసిక వికలాంగులను ఆదుకోవడం అభినందనీయం... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మానసిక వికలాంగులను తల్లిదండ్రులే భారంగా భావించే నేటి పరిస్థితుల్లో వారిని చేరదీసి కోలుకునేలా సేవలందించడం నిజంగా అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు.
మోతీ నగర్ బబ్బుగూడ లోని జ్ఞానమాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో దాతలు ఏర్పాటుచేసిన ఆట వస్తువుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులకు సేవ చేయాలనుకోవడమే పెద్ద త్యాగ గుణానికి నిదర్శనం అన్నారు.డబ్బుతో సంబంధం లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అంటే ఎంతో త్యాగనిరతి ఉండాలన్నారు.పాఠశాలకు అవసరమైన సహాయాన్ని వ్యక్తిగతంగాను, ప్రభుత్వ పరంగాను అందేలా చూస్తానన్నారు. గత 13 సంవత్సరాలుగా ఈ సంస్థ ద్వారా మానసిక వికలాంగ చిన్నారులను కంటికి రెప్పలా కాపాడు తున్న సంస్థ నిర్వాహకులు కళ్యాణి కిరణ్ కుమార్ లను రమేష్ అభినందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి కి కాన్సన్ట్రేటర్ బహుకరణ

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**



అనపర్తి శ్యామల ఎంటర్ప్రైజెస్ అధినేత సత్తి వెంకటరెడ్డి ఆర్థిక సౌజన్యంతో ప్రాణవాయువు సరఫరా మిషన్(ఆక్సిజన్ కాన్సంట్రేటర్) ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తాడి రామ గుర్రెడ్డి సమక్షంలో వైద్య బృందానికి అందజేశారు.శనివారం అనపర్తి ఏరియా ఆసుపత్రికి బహుకరణగా సత్తి వెంకటరెడ్డి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దాత సత్తి వెంకటరెడ్డి ని ఆసుపత్రి కమిటీ సభ్యులు మేడపాటి అన్నవరం అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ రాజు, డాక్టర్ డేవిడ్ రత్నం, హెడ్ నర్సు కనకదుర్గ తదితరులు ఉన్నారు.

# డివిజన్ స్థాయి పోటీలు ప్రారంభించిన దత్తుడు శ్రీను

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి,(అనపర్తి):**






రాజమహేంద్రవరం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు అనపర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ. కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లిడి పార్వతి ప్రారంభించారు. శనివారం జరిగిన క్రికెట్ మ్యాచ్లో
మొదటి మ్యాచ్ లో రాజమండ్రి అర్బన్ మండలం అనపర్తి మండలం పై, .2వ మ్యాచ్ లో రాజమండ్రి రూరల్ మండలం సీతానగరం మండలం పై,
3వ మ్యాచ్ లో రంగంపేట మండలం బిక్కవోలు మండలం పై విజయం సాధించడం జరిగింది.
మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లో రంగంపేట ప్రధమ స్థానం, కోరుకొండ మండలం ద్వితీయ స్థానం సాదించాయి.మరో రెండురోజులపాటు పోటీలు కొనసాగుతాయని డివిజన్ కోఆర్డినేటర్ పడాల శ్రీనివాసరెడ్డి తెలిపారు.మరియు కూటమి సభ్యులు ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో అనపర్తి ఎం ఇ ఓసత్తిరెడ్డి పాఠశాల హెచ్ ఎం పులగం వెంకటరెడ్డి,గేజెటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు కెవి రమణారావు,, ఇల్లపల్లి స్కూల్ హెచ్ఎం పప్పు శ్రీనివాసరెడ్డి , కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ ,హైదర్నగర్ డివిజన్లో పేర్ల మార్పిడిపై జోనల్ కమిషనర్‌కు సిందం శ్రీకాంత్ వినతి పత్రం అందజేత.

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుకట్పల్లి జోన్‌లో ఉన్న భాగ్యనగర్ వార్డు నం.244, హైదర్నగర్ వార్డు నం.243 పేర్లలో జరిగిన పొరపాటును సరిచేయాలని కోరుతూ కూకట్పల్లి జోనల్ కమిషనర్ పిటిషన్ సమర్పించినట్లు బీఆర్ఎస్ నాయకుడు, అడ్వకేట్ సిందం శ్రీకాంత్ తెలిపారు.
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్. నం.266 (తేదీ: 08-12-2023) ద్వారా జిహెచ్ఎంసీ ఎన్నికల వార్డుల పునర్వ్యవస్థీకరణ చేపట్టిన నేపథ్యంలో భౌగోళికంగా హైదర్నగర్ ప్రాంతం భాగ్యనగర్ పేరుతో, భాగ్యనగర్ ప్రాంతం హైదర్నగర్ పేరుతో నమోదు కావడం వల్ల ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు.
ప్రస్తుతం హైదర్నగర్ అని పేరున్న వార్డు (243) లో హైదర్నగర్ ప్రాంతం లేకుండా భాగ్యనగర్ ప్రాంతం ఉండగా
భాగ్యనగర్ అని పేరున్న వార్డు (244) లో భాగ్యనగర్ ప్రాంతం లేకుండా హైదర్నగర్ ప్రాంతం ఉండడం పరిపాలనా పరంగా తప్పుదోవ పట్టించే పరిస్థితిని సృష్టిస్తోందని తెలిపారు.
ఈ పేర్ల పొరపాటు కారణంగా ఓటర్ జాబితాలు, మున్సిపల్ సేవలు, అధికారిక రికార్డులు, ప్రజాప్రతినిధుల పరిధుల విషయంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన వివరించారు.
అందువల్ల ప్రజల సౌకర్యం, పరిపాలనా స్పష్టత దృష్ట్యా
వార్డు నం.244కు 'హైదర్నగర్' పేరు, వార్డు నం.243కు 'భాగ్యనగర్' పేరు పెట్టేలా మార్పిడి చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.
ఈ అంశంపై సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన అవసరమైన సవరణ చేపడతారని ఆశిస్తున్నట్లు సిందం శ్రీకాంత్ పేర్కొన్నారు.

# మరో ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..?

**తెలుగు-వెలుగు,రంగారెడ్డి,డిసెంబర్ 12:**
తెలంగాణలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ను ఈ నెల 23,27 తేదీల్లో విడుదలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది...గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్ ఎన్నికలు మెదటిది 11,రెండో విడత 14,మూడో విడత 17 నా పూర్తి ఐతున్న సందర్భంగా సర్కార్ వాడి వేడిగా నిర్వహణకు భారీగా సన్నాహాలు మొదలు పెట్టింది....2026 జనవరి 26 రోజున గ్రామా,మండల కేంద్రాల్లో నూతనంగా గెలుపొందిన వారు జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొనాలనే ఉద్దేశంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహణకు స్పీడ్ పెంచినట్లు సమాచారం...

# సమ న్యాయానికి న్యాయవాదులు ముందుండాలి

**ఖమ్మం, తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ 14:**
**ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి**
**ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు**






80 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో నూటికి 85 శాతం ప్రజలు సకల అసమానతలతో కూటి కోసం కోట్లాడే దుస్థితిలో ఉన్నారని అలాంటి సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడంలో న్యాయవాదులు ముందుండాలని ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన అభివృద్ధి జరిగి భారత సమాజం అభివృద్ధి చెందినప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు కొంత మంది చేతిలో బందీ అయి మెజార్టీ సమాజం అణచివేయబడి నానాటికి అసమానతలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదుల పోరాటం ద్వారానే సమసమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్ జె శాంసన్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం, సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే లు హారవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్, న్యాయవాదులు మేకల సుగుణాకర్ రావు, కిషోర్ అంబేద్కర్, కె రాకేష్, విప్లవ కుమార్, సునంద, చరణ్, హరీష్, జి రామకృష్ణ, పి జగదీష్, వారాల నరసింహారావు, ఎం శ్రీనివాసరావు, పి రామబ్రహ్మం, పిడతల రామ్మూర్తి, జి రామకృష్ణ, డి భవాని, టి లలిత తదితరులు పాల్గొన్నారు

# ఓటరు మహాశయులారా...

## మోసపోతే గోస పడతాం... ఊరును ఆగం చేసుకోవద్దు.. ఓటుతో బాగు చేసుకోవాలి..

- **అభివృద్ధి మంజూరులో కీలక పాత్ర నాదే...**
- **కానీ అవినీతిలో కీలక పాత్ర వాళ్లది...**
- **రాచపల్లి చిరకాల కోరికలు తీరుస్తాను**
- **రాచపల్లి సర్పంచ్అభ్యర్థి కంచర్ల రవి**

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి, డిసెంబర్ 13, 2025.**
గ్రామ అభివృద్ధి ,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం పని చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని గెలిచే వారికి ఓటు వేయాలని అన్ని కుల సంఘాలు తనకు సంపూర్ణ మద్దతును ఇస్తున్నాయని ఓట్లను విడగొడితే ఇబ్బందులు ఎదుర్కొంటామని రాచపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రవి అన్నారు
చరిత్రలో మీ బిడ్డ ప్రత్యేకంగానే ఉంటాడు... ఈ ఊరి గౌరవాన్ని మీరు పెట్టిన నమ్మకాన్ని నిలబెడతాడు
మాట్లాడే శక్తి ఉంది కొట్లాడే తత్వం ఉంది... రాచపల్లి కి నిధులు తీసుకొచ్చే సత్తా నాకు ఉంది.
అనేక సంక్షేమ కార్యక్రమాలు అవినీతి లేకుండా అందించిన...సీఎం రిఫండ్లు ఇప్పిచ్చిన , ఎల్వోసి లు ఇప్పిచ్చిన... కాలువల పొంటి నీళ్ల కోసం కొట్లాడిన....., రైతులందరికీ రుణాలు ఇప్పించిన... రైతులకు తెలుసు... పోరాడుతున్న....
కత్తెర గుర్తుకు ఓటు వేసి ఊపిరి పోయండి సర్కార్ ధావకాన కోసం కొట్లాడిన డబుల్ రోడ్డు కోసం కొట్లాడుతున్న
వాటర్ ప్లాంట్ల కోసం కొట్లాడిన.. రాబోయే కాలంలో



వాడవాడకు సైడ్ డ్రైనేజీ కోసం కొట్లాడుతాను,ఇలా ఊరి సమస్యలను తీరుస్తాను
అవినీతిని ప్రశ్నిస్తున్న... ప్రశ్నించే గొంతుకను, ఊరి కోసం కొట్లాడే వాడిని, సేవకుడిగా ఉంట ఆశీర్వదించండి....
5 ఏళ్లలో రాచపల్లిని అవినీతి మయం..లేకుండా చేస్తానని శపథం చేస్తున్న.. అభివృద్ధి కార్యక్రమాల





మంజూరులో నాదే కీలక పాత్ర. ఓటరు మహాశయులారా అవినీతి మోసగాళ్లు వస్తున్నారు జాగ్రత్త..
మళ్లీ మోసపోతే గోసపడతాం.. ఒక్క అవకాశం కల్పించండి అని కోరారు.

# పదో తరగతి పరీక్షల షెడ్యూల్ సవరించాలి

**- STU రాష్ట్ర అధనపు ప్రధానకార్యదర్శి సాన కిషన్**

**కరీంనగర్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 14**
ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలు షెడ్యూల్ 33 రోజుల పాటు సుదీర్ఘంగా ఉండడం ఇబ్బందికరం. పరీక్షల ఒత్తిడి,
భయం,మానసిక ఆందోళనను విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు నెలరోజులపాటు భరించడం అశాస్త్రీయమని, వెంటనే షెడ్యూల్ ను సవరించాలని STU రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుపతి రావు , శ్యామ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
పరీక్షల ఒత్తిడిని తొలగించాలని అమలు చేస్తూ మరోవైపు సుదీర్ఘంగా పరీక్షల షెడ్యూల్ ఇవ్వడం



సమంజసంగా లేదన్నారు. కేంద్ర సిలబస్ తో పోల్చుకున్నప్పుడు సౌకర్యాలు, వసతి,సిబ్బంది, తదితర అంశాలు ఆ స్థాయిలో ఉన్నప్పుడే విద్యార్థులు అలాంటి పరీక్షలకు సంసిద్ధులుగా ఉంటారన్నారు. మండు వేసవిలో పాఠశాలల సమయాలు మారుస్తూ, సిబ్బందిని అటు పాఠశాలలకు, పరీక్షా కేంద్రాలకు తింపడం, మూల్యాంకన పత్రాలు, ప్రశ్నాపత్రాలను భద్రపరచడంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. విద్యార్థి సెలవుల్లో చదవడానికి బదులు చదివింది మరచిపోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను వదలకుండా నెలరోజులు ఉండడం కష్టసాధ్యమన్నారు. పదవ తరగతి పరీక్షల ప్రభావం మిగతా హెూం ఎగ్జామ్స్ పై, పోటీ పరీక్షలపై పడి అన్ని అలస్యమవుతాయని వెంటనే పూర్వరీతిగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

# చిర్ర సాత్విక్‌ను అభినందించిన ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

**వరంగల్ ,తెలుగు వెలుగు ప్రతినిధి ,డిసెంబర్ 14:**
ఇటీవల తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన 11వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025%-%26 పోటీలలో ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్ భీమారం బ్రాంచ్ విద్యార్థి చిర్ర సాత్విక్ పాల్గొని రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు.
ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు సాత్విక్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన నరేందర్ రెడ్డి గారు ం
"ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు చదువుతో పాటు క్రీడలను సమానంగా ప్రోత్సహిస్తాయి. వివిధ క్రీడలలో ప్రతిభ కలిగిన విద్యార్థులను మా సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, అవసరమైన సదుపాయాలు అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో వందలాది మంది విద్యార్థులు వివిధ క్రీడలలో మెడల్స్




సాధించడం ఆనందదాయకం" అన్నారు.
అలాగే సాత్విక్ తల్లిదండ్రులైన చిర్ర రాజు %-% శోభా దంపతులను ప్రశంసిస్తూ ం
"ఈ రోజుల్లో చాలామంది చదువులపైనే దృష్టి పెట్టే పరిస్థితుల్లో, తమ కుమారుడిని క్రీడల వైపు ప్రోత్సహించిన ఈ దంపతులు నిజంగా అభినందనీయులు" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ చేరుకున్న ఫుట్ బాల్ దిగ్గజం మెస్సి!



**హైదరాబాద్:డిసెంబర్ 13**
అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. మెస్సీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నగరానికి విచ్చేశాడు. రోడ్డు మార్గం ద్వారా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నాడు ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, మెస్సీతో 'మీట్ అండ్ గ్రీట్' సెషన్ ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో మెస్సీని కలిసేందుకు 100 మందికి అవకాశం కల్పించారు. వారికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను జారీ చేశారు. మెస్సీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కోల్‌కతాలో ఉద్రిక్త పరిస్థి తులు తలెత్తిన నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.
కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియం నుంచి మెస్సీ త్వరగా వెళ్లిపోవడంపై ఆగ్రహించిన అభిమానులు కుర్చీలు, నీళ్ల బాటిళ్లు విసిరి నిరసన తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు.
ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనున్న ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో 3 వేల మంది పోలీసులతో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. మ్యాచ్ టిక్కెట్ ఉన్నవారిని మాత్రమే స్టేడియంలోనికి అనుమతించనున్నారు. వాహనాల పార్కింగ్ కోసం 34 ప్రదేశాలలో ఏర్పాట్లు చేశారు. ఉప్పల్ స్టేడియం, దాని పరిసర ప్రాంతాలను సీసీటీవీ కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.
**స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లను డీజీపీ శివధర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.**
షెడ్యూల్ ప్రకారం రాత్రి 7.50 గంటల కు ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రారంభం కానుంది.
రాత్రి 8.05 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేడియానికి విచ్చేస్తారు. రాత్రి 8.06 గంటలకు మెస్సీ మైదానంలోకి ప్రవేశిస్తారు.
రాత్రి 8.08 గంటలకు రోడ్రిగో, లూయిస్ సువారెజ్ మైదానంలోకి వస్తారు.

రాత్రి 8.13 గంటలకు పెనాల్టీ షూటౌట్ ఉంటుంది.
రాత్రి 8.18 గంటలకు రాహుల్ గాంధీ మైదానంలోకి వస్తారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు వేములవాడలో విస్తృత ఏర్పాట్లు

## - భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ చర్యలు




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాబోవు సమ్మక్క సారలమ్మ జాతరకు ముందుగానే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకోవడానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంతాల్లో పలు మౌలిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో తగిన విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, భక్తులు సేద తీరేందుకు చెరువు ప్రాంతాన్ని ట్రాక్టర్ తో చదును చేశారు. అదేవిధంగా క్యూలైన్లకు రంగులు వేయడంతో పాటు, శుభ్రమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తున్నారు. భక్తులకు తాగునీరు, విశ్రాంతి, భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, జాతరను సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

# అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ లో ఘనంగా పేరెంట్స్ క్రీడోత్సవ్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 13**
అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పేరెంట్స్ క్రీడోత్సవ్ పేరుతో నిర్వహించినటువంటి క్రీడల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులు కుటుంబాన్ని నిర్మిస్తారని , ఆ కుటుంబం ద్వారా పిల్లలకు నైతిక విలువలతో పాటు సమాజంలో వ్యవహరించే విధానాన్ని స్పష్టంగా తెలియజేస్తారని చెప్పారు.
నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా విచారకరమని ఈ విధానానికి స్వస్తి పలకాలని , తల్లిదండ్రులకు అన్ని వేళల్లో సేవలు చేయడమే కాకుండా అందుబాటులో ఉండి సమాజంలోని అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని చెప్పారు.
తల్లిదండ్రులకు రోజువారి కార్యకలాపాల నుండి ఉపశమనం కల్పించడానికి , వారి పిల్లల చదువుతున్నటువంటి పాఠశాలలో విద్యా విధానాలను అమలుపరిచే విధానాన్ని స్పష్టంగా తెలియజేయడానికే నేడు పేరెంట్స్ క్రీడోత్సవ్ పేరుతో పలు పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. పాఠశాలలో నిర్వహించినటువంటి ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది వేడుకలలో భాగంగా తల్లిదండ్రులకు ఖో-ఖో, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ , తదితరల పోటీలను నిర్వహించారు.
అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి వార్షికోత్సవ వేడుకలలో భాగంగా అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

# చిన్న ఓదాల గ్రామ ఉప సర్పంచ్ గా వేముల శ్రావణ్ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 13**
మంథని మండలం చిన్న ఓదాల గ్రామ పంచాయతీ 4 వార్డ్ సభ్యులు వేముల శ్రావణ్ కుమార్ ను చిన్న ఓదాల ఉపసర్పంచ్ గా ఎకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగిందని గ్రామ ప్రజలకు,నన్ను ఎన్నుకున్న సర్పంచ్,తోటి వార్డ్ సభ్యులకు,నాయకులకు ఎంతో రుణపడి ఉంటానని శ్రావణ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

# గాజులపల్లి గ్రామ సర్పంచ్ గా కారెంగుల సుధాకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 13**
గాజులపల్లి సర్పంచ్ గా రెండవ సారి అత్యధిక మెజార్టీ తో గ్రామ ప్రజలు నన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించి నందుకు వారికి మరియు నాయకులకు , స్నేహితులకు రుణపడి ఉంటానని సర్పంచ్ కరెంగుల సుధాకర్ అన్నారు నా గెలుపుకు సహకరించిన గాజులపల్లి లో ఉన్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని గ్రామానికి మరిన్ని సేవలు చేసి గ్రామ అభివృద్ధితో ముందుకు తీసుకువెళతానని వారు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో నేడే రెండవ విడత పల్లె సమరం

**-పలు గ్రామాల్లో గొడవలు జరిగే అవకాశం**
**-గ్రామాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలి**
**-జిల్లా అధికారులు పట్టించుకోకపోతే కొట్లాటే**
**-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చూడాలని ప్రజల విన్నపాలు**






**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లాలో జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సమర పోరులో భాగంగా ఆదివారం జరగనున్న ఎన్నికలలో అందోలు నియోజకవర్గం పరిధిలోని ఆందోల్ మండల పరిధిలోని చింతకుంట, మాసాన్ పల్లి, నేరేడిగుంట, సంగుపేట, అల్మాయిపేట , డాకూర్, రంసాన్ పల్లి, ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని ముది మాణిక్యం, పెద్దారెడ్డిపేట, మిన్పూర్, కొర్పోల్, చౌటకూర్ గ్రామ పంచాయతీలలో ఓరాహోరి పోరు కొనసాగుతుండడంతో ఇక్కడ ఆయా రాజకీయ పార్టీల మధ్య వాగ్వాదాలు, ఉద్రిక్తతకు దారి తీసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పలు పార్టీల అభ్యర్థులే చెబుతున్న వైనం.! ఇక పోతే మిగతా గ్రామపంచాయతీలో ఎన్నికలు ఏ విధంగా ఉండబోతున్నాయో..ఎన్నికల అధికారులు, పోలీసులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని పలువురు వక్తలు అంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈ రెండో విడత పంచాయితీ పోరు ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని, జిల్లా ఎన్నికల అధికారి గట్టి బందోబస్తు ఇవ్వాలని,ఎలాంటి గొడవలకు దారి తీయకుండా ప్రశాంతంగా ఎన్నికలు కొనసాగేలా చూడాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలతో పాటు ముఖ్యంగా మహిళలు కోరుతున్నారు.

# విశ్వహిందూ పరిషత్ గో వంశ రక్షణ సమితి సమావేశం




**తెలుగు వెలుగు డిసెంబర్ 13**
మంచిర్యాల విశ్వహిందూ పరిషత్ గో వంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం జరిగింది . ఈ సమావేశంలో రాష్ట్ర గోరక్ష సంపర్క ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలని, అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ప్రతి ఇంటికి గోమాతను పెంచుకోవాలని, ప్రతి రైతు కూడా గోదారిత వ్యవసాయం చేసి మానవాళి క్యాన్సర్ బారిన కాపాడాలని, ప్రతి మండల కేంద్రంగా గోచర భూముల్లో గోశాలలను ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా కొనసాగుతున్న గో వద శాలలను మూసివేయాలని అలాగే రాష్ట్రంలో 1977 గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఈ సమావేశంలో మాట్లాడారు .ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి వేముల రమేష్ ,జిల్లా గోరక్ష ప్రముఖ దూట రాజసమయ్య , నారాయణ , సంతోష్ , అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణం: భార్యను హత్య చేసి, వీడియో విడుదల చేసి భర్త ఆత్మహత్య



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం సీతరాంపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. భార్య తనను తీవ్రంగా వేధిస్తోందంటూ వీడియోలో ఆవేదన వ్యక్తం చేసిన భర్త, ముందుగా భార్యను హత్య చేసి అనంతరం తానే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.
గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థాలు తలెత్తి తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భార్య సంధ్య తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. ఇటీవల ఓటు వేయడానికి ఈ నెల 11న సంధ్య సీతరాంపురం గ్రామానికి వచ్చింది.
శుక్రవారం అర్ధరాత్రి ముందస్తు ప్రణాళికతో భార్య సంధ్యను ఉరివేసి హత్య చేసిన రామాచారి, అనంతరం తన వేదనను వివరిస్తూ వీడియో రికార్డ్ చేశాడు. ఆ వీడియోను విడుదల చేయడంతో పాటు వాట్సాప్ స్టేటస్‌గా కూడా పెట్టాడు. వీడియోలో భార్య వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఆ మనస్తాపం వల్లే ఈ ఘోరానికి పాల్పడినట్లు చెప్పుకొచ్చాడు.
వీడియో విడుదల చేసిన కొద్దిసేపటికే రామాచారి కూడా ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ కలహాలు ఎంతటి అనర్థాలకు దారితీస్తాయో చెప్పే మరో విషాద ఉదాహరణగా ఈ సంఘటన నిలిచింది.

# మానవాళి కోసమే యేసుక్రీస్తు జన్మ

## – స్త్రీల క్రిస్మస్ వేడుకల్లో పల్లె సుశీల



**తెలుగు వెలుగు మంథని, డిసెంబర్ 13:**
సర్వ మానవాళి రక్షణ కోసమే యేసుక్రీస్తు జన్మించాడని వాక్యోపదేశకులు పల్లె సుశీల అన్నారు. శనివారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ సీయోను చర్చిలో స్త్రీల సెమీ క్రిస్మస్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని, క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ప్రత్యేక క్విజ్, పాటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీయోను స్త్రీల సమాజం నాయకులు ఎంకే హేమలత, అంకరి పద్మజా, సౌల్ల ప్రేమలత, దూడ ఆమని, అజ్మీర షారోన్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, పాస్టర్లు మంథని మార్కు, దూడ మహేష్, అజ్మీరా దయరాజు, సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, దాసరి సదానందం, రామగిరి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తల్లిని గెలిపించిన కొడుకు



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 13:**
మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో 82 సంవత్సరాల వయసు గల కాసిపేట వెంకటమ్మ సర్పంచ్ గా భారీ మెజార్టీ తో గెలవడం లో తన కొడుకు కాసిపేట బాపు పాత్ర ఎంతో ఉందని తల్లి వెంకటమ్మ తెలిపారు మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 501 ఓట్లు రావడం, ప్రత్యర్థి పై 238 ఓట్ల మెజారిటీ రావడం ఎవరికి సాధ్యం కాదని తన కొడుకు బాపు గ్రామానికి చేసిన సేవలను గుర్తుంచుకుని నన్ను గెలిపించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు 82 సంవత్సరాల వయసు లో కూడా నాపై,నాకొడుకు పై నమ్మకంతో నన్ను భారీ మెజార్టీ తో గెలిపించిన ఉప్పట్ల గ్రామ ప్రజలకు, నాయకులకు వెంకటమ్మ ధన్యవాదాలు తెలిపారు.

# ఆదర్శ్ అనే నేను

» వెల్దుర్తి గ్రామ పంచాయతీ బిజెపి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా
» నిలబడిన నన్ను గెలిపిస్తే వెల్దుర్తి గ్రామ పంచాయతీని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తాను
» బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 13**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆదర్శ్ ను గెలిపిస్తే తాను వెల్దుర్తి గ్రామపంచాయతీని తెలంగాణ రాష్ట్రంలోని ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని తాను తెలియజేశారు తెలుగు వెలుగు ప్రతినిధితో చరవాణి ద్వారా మాట్లాడుతూ ఆదర్శ్ అనే నేను బిజెపి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని తనని గెలిపిస్తే వెల్దుర్తి గ్రామపంచాయతీని తెలంగాణ రాష్ట్రంలోని ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు గత ప్రభుత్వాల సర్పంచులుచేయలేని పనులను చేయడానికి తాను కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వం లో బిజెపి పరిపాలన ఉన్నంతవరకు తాను బిజెపి పార్టీ నాయకుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి యొక్క సలహాలు తీసుకుంటూ వెల్దుర్తి గ్రామ పంచాయతీని ఎంతో అభివృద్ధి చేస్తానని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నారని



వారు తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి పరిపాలన అందరికీ తెలుసునని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఎంతో అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగినటువంటి సమయంలో రెండు సంవత్సరాలు సర్పంచుల పరిపాలన లేకపోవడంతో గ్రామాలు అభివృద్ధి దిశలో లేవని ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించినటువంటి సందర్భంలో తాను బిజెపి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డారని బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేయకముందే వెల్దుర్తి మండల కేంద్రంలోని ఉన్నటువంటి కోతుల బెడదను తీర్చడం జరిగిందని ప్రస్తుతం కూడా వెల్దుర్తి మండల కేంద్రంలోని ఉన్నటువంటి కోతుల బెడదతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని కోతులతో ఎటువంటి వెల్దుర్తి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకుంటానని తన తండ్రి కీర్తిశేషులు దశరథ ఆశీర్వాదాలతో ఈ నెల 17వ తేదీన స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో తనను గెలిపిస్తే వెల్దుర్తి గ్రామ అభివృద్ధి కోసం తాను ఎంతో కృషి చేస్తారని కొనియాడారు వెల్దుర్తి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎటువంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే తాను 24 గంటలు ప్రజల శ్రేయస్సు కోసమే తాను ఉంటానని తెలియజేశారు తనని సర్పంచ్ గా గెలిపిస్తే మన వెల్దుర్తి గ్రామ ని ఎంతో అభివృద్ధి చేయడంలో తన సొంత ఖర్చులతో అయినా అభివృద్ధి దిశగానే గ్రామాన్ని తీసుకువెళ్తారని తెలియజేశారు

## సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

– మేనిఫెస్టో విడుదల చేసిన విలాసాగర్ సర్పంచ్ అభ్యర్థి శ్రీధర్..

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 13**



ఒక అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టు కుంటానని గ్రామ సంక్షేమం కోసం మేనిఫెస్టో విడుదల చేస్తున్నానని విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గరిగంటి శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై స్పందిస్తూ బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని పార్టీలకు అతీతంగా సేవ చేస్తానని శ్రీధర్ తెలిపారు. ఈటెల రాజేందర్ సహకారంతో నిధులు తీసుకుని వచ్చి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నన్ను సర్పంచిగా గెలిపించిన వెంటనే, గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని అంతేకాకుండా పేదింటి వారు చనిపోతే దహన సంస్కారాలకు 5000 రూపాయల ఆర్థిక సాయం చేస్తానని నిరుపేద కుటుంబంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని శ్రీధర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈటల రాజేందర్ సహకారంతో ఉచిత అంబులెన్స్ సదుపాయం ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విద్య పట్ల పర్యవేక్షణ చేస్తానని పేదింటి పిల్లల చదువుకు హార్థిక సహాయం అందిస్తూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని శ్రీధర్ తెలిపారు. విలాసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తానని శివాలయం నిర్మాణం కోసం తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ప్రజలు ఒక్కసారి ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులను వేడుకున్నారు.

## షావోలిన్ కుంగు ఫు లో వెండి పథకాన్ని సాధించిన కోర విద్యార్థి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 13**




ఈ నెల వేములవాడలో నిర్వహించిన షావోలిన్ కుంగు ఫు కరాటే పోటీల్లో కరీంనగర్ విద్యానగర్కు చెందిన కోర విద్యార్థి ఐదవ తరగతికి చెందిన కె.హాసిని పాల్గోని అత్యున్నత ప్రతిభ కనభరచి రెండవ బహుమతిగా వెండి బహుమతిని కైవశం చేసుకుంది. దీనికి గాను పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి హాసినికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తేలియచేసారు. ప్రోత్సాహం అందించిన తల్లితండ్రులకి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా పాటశాల చైర్మన్ డైరెక్టర్లు మట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు ఆత్మరక్షణకి ఉపయోగపడే కరాటే నేర్చుకోవాలనీ అమ్మాయిలు అన్నీరంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు.

## బలవంతపు వసూళ్ళకు పాల్పడితే చర్యలు తప్పవు!!

– ట్రాన్స్‌జెండర్లకు హైదరాబాద్ సీపీ సజ్జనర్ హెచ్చరిక
– సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని హితవు

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ట్రాన్స్‌జెండర్లను హైదరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను వీడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని వారికి ఆయన హితవు పలికారు.

హైదరాబాద్ అమీర్ పేటలోని సెంటర్ పర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) ఆడిటోరియంలో 250 మంది ట్రాన్స్ జెండర్లతో హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అదనపు డీజీపీ చారు సిన్హా, ఐపీఎస్ గారు పాల్గొన్నారు. వారు నేరుగా ట్రాన్స్ జెండర్లతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు తరచూ శాంతిభద్రతల సమస్యలకు, ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



“ఈ మధ్య ట్రాన్స్ జెండర్లపై ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. శుభకార్యాల పేరుతో ఇళ్లపై పడి యజమానులను వేధించడం సరికాదు. ఇలాంటి బలవంతపు వసూళ్లను సహించం. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఎంతటి వారినైనా కటకటాల వెనక్కి పంపిస్తాం. మీపై నమోదయ్యే కేసులు మీ భవిష్యత్తును నాశనం చేస్తాయి. అమాయక ప్రజలను ఇబ్బంది పెడితే జైలు శిక్షలు తప్పవు” అని ఆయన హెచ్చరించారు.

ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. ట్రాన్స్ జెండర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరలోనే ఒక సమగ్రమైన పాలసీని ప్రభుత్వం తీసుకువస్తున్నట్లు తెలిపారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ట్రాన్స్ జెండర్లకు అండగా ఉంటుందని చెప్పారు.

‘ప్రైడ్ ప్లేస్’తో సమస్యల పరిష్కారం: ఏడీజీ చారు సిన్హా ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికే మహిళా భద్రత విభాగంలో ‘ప్రైడ్ ప్లేస్’ అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని సీఐడీ, మహిళా భద్రతా విభాగ అదనపు డీజీపీ చారు సిన్హా, ఐపీఎస్ గారు తెలిపారు.

ఎలాంటి సమస్యలు ఉన్నా, ఎవరైనా వేధించినా నిరభ్యంతరంగా ఈ వింగ్‌ను ఆశ్రయించవచ్చని ఆమె అన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం సిద్ధంగా ఉందని చెప్పారు. చట్టవ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ, సమాజంలో హుందాగా జీవించాలని సూచించారు.

హైదరాబాద్ జిల్లా ట్రాన్స్‌జెండర్ సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ శ్రీ రాజేందర్ గారు మాట్లాడుతూ.. తెలంగాణలో దాదాపు 50 వేల మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు పొందాలంటే, ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసే గుర్తింపు కార్డులు తప్పక తీసుకోవాలని సూచించారు . ట్రాన్స్‌జెండర్లకు కార్పొరేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో జాయింట్ సిపి లా అండ్ ఆర్డర్ శ్రీ.తఫ్సీర్ ఇకుబాల్ ఐపిఎస్ , నార్త్ జోన్ డీసీపీ శ్రీమతి రష్మి పెరుమాళ్, ఐపీఎస్, వెస్ట్ జోన్ డీసీపీ, శ్రీ.చింతమనేని శ్రీనివాస్, మహిళ భద్రతా విభాగ డీసీపీ శ్రీమతి లావణ్య నాయక్ జాదవ్, సైబరాబాద్ డీసీపీ శ్రీమతి సృజనతో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మూడో వాడు సభ్యుడు నాకు నోట్ వేసి గెలిపించుకోండి

– అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
– హనుమాద్రి శ్రీధర్ గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 13**





మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ మూడవ వార్డు సభ్యునిగా గతంలో కూడా బరిలో ఉండి గెలిచానని ప్రస్తుతం స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో గ్రామ పంచాయతీ వాడు సభ్యునిగా ఎలక్షన్ లో నేనే మళ్లీ నిలబడడం జరిగిందని మళ్లీ ఒక సారి అవకాశాన్ని ఇస్తే మూడవ వార్డునుఎంతో అభివృద్ధి చేస్తానని ఈసారి కూడా మూడో వార్డులోనే అభ్యర్థిగా బరిలో ఉన్నాను నేను స్టూల్ గుర్తుపై మూడవ వాడు ఓటర్లు తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించవలసిందిగా ఓటర్లను వేడుకుంటున్నారని నేటి సమాజంలో అవినీతి పరులు ఎక్కువ అయ్యారని అలాంటి వారికి ఓటు వేయకుండా గతంలో మూడవ వాడు నుండి నన్ను వార్డు సభ్యుడుగా గెలిపిస్తే ఏమి అభివృద్ధి చేశాను అనేది మూడవవాడు ఓటర్లు దృష్టిలో పెట్టుకొని మళ్ళీ ఒక్కసారి అవకాశాన్ని కల్పించి ఓటు వేయాలని మూడవ వాడు ఓటర్లను వేడుకుంటున్నానని గతంలో ఉన్న రాజకీయం రక్తం లేదని బిజెపి పార్టీ నుండి వాడు సభ్యునిగా నిలవడం జరుగుతుందని వాడు సభ్యులు అందరూ నాపై దయ తలిచి గెలిపిస్తే మన వాళ్లను ఎంతో అభివృద్ధి చేస్తానని బిజెపి పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు హనుమద్రి శ్రీధర్ గౌడ్ తెలిపారు

## విద్యే వెలుగు.. ప్రతిభే భవిష్యత్తు

– వౌపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 13**

విద్య ద్వారానే సమాజ అభ్యున్నతి సాధ్యమని మరోసారి నిరూపిస్తూ వౌపా హుజురాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జమ్మికుంట పట్టణంలో ఘన వైభవంగా జరిగింది. తేదీ: 13-12-2025 (శనివారం) ఉదయం 11.00 గంటలకు పట్టణంలోని వినాయక గార్డెన్స్, కొత్త మార్కెట్ రోడ్ వేదికగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కట్ట నాగభూషణాచారి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా 10వ తరగతి మరియు



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ%- %విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వౌపా జిల్లా అధ్యక్షులు కట్ట సత్యనారాయణ గాలిపెల్లి శంకరయ్య (జిల్లా ప్రధాన కార్యదర్శి), లింగన్నపేట సత్యం (సంయుక్త కార్యదర్శి), వేములవాడ మధుసూదనాచారి (వౌపా కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు), శ్రీధర్ (ప్రధాన కార్యదర్శి, వౌపా కరీంనగర్ నియోజకవర్గం) తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

వేదికపై ప్రసంగించిన నాయకులు మాట్లాడుతూ, “విద్యార్థులే దేశ భవిష్యత్తు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటేనే సమాజం బలోపేతం అవుతుంది. విశ్వబ్రాహ్మణ సమాజంలో విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ఇటువంటి ప్రతిభా పురస్కార కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తాం” అని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ విజయగిరి తులసిదాసు , వౌపా గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ కట్ట రాజవీరాచారి , బ్రహ్మశ్రీ ఆర్. రాజయ్య , కార్యదర్శి వడ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

అలాగే 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముగ్గురు ప్రముఖులను, వారి సామాజిక సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో బహుమతులు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ వౌపా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చివరగా వౌపా హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు కట్ట నాగభూషణాచారి ప్రధాన కార్యదర్శి మునిగంటి సత్యనారాయణ పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి అరట్టు మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

– స్వామివారికి ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, బింగి మహేష్, పుల్కం రాజు, నాగుల విష్ణు ప్రసాద్, తోటరాజు, అన్నారం శ్రీనివాస్,

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 13**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని తేది:14/12/2025 శనివారం వాసవి క్లబ్ జమ్మికుంట వారి 2025 సంవత్సరం అధ్యక్షుడు అయితు రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఆబాది జమ్మికుంట ఆవోపభవనంలో వాసవి క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగినది ప్రధాన కార్యదర్శి నివేదిక ఆర్థిక కార్యదర్శి నివేదిక సంవత్సర కాలం చేసిన కార్యక్రమాలు తెలుపడం జరిగినది అలాగే 2026వ సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుని ఎన్నిక కొరకు ఎన్నికల అధికారిగా అక్కినపెల్లి శ్రీనివాస్ వ్యవరించి వాసవి క్లబ్ సభ్యుల నుండి నామినేషన్ కోరడమైనది ఇట్టి ఎన్నికల క్రమంలో ఏకగ్రీవంగా



అధ్యక్ష పదవి గుడివాడ వెంకట సతీష్ ని వాసవి క్లబ్ సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షుడు అయితు రమేష్ కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు మరియు ఐపీసీ తంగళ్ళపల్లి రాజ భాస్కర్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఆకినపెల్లిశ్రీనివాస్ జిల్లా బాధ్యులు గంప సురేందర్ జిల్లా బాధ్యులు రావి కంటి నీలకంఠం అయిత సుధాకర్ వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది

# రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేనా..???

» తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున స్థానిక సంస్థ సర్పంచుల గెలుపులు...!!!!
» అధికారం ఎవరిది అయితేనే వారికి ఓటర్లు పట్టం కట్టే వైనం ఓటర్లే...
» రానున్న రోజుల్లో కాంగ్రెస్ పరిపాలన సజావుగా సాగేనా...
» ఓటర్ల నాడీలు అంతు చిక్కని అధికార ప్రతినిధి నాయకులకు..
» స్థానిక సంస్థ ఎన్నికల మొదటి విడతలో కాంగ్రెస్కే పార్టీకే జై అన్న ఓటర్లు...!!!

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 13**



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారుతాయని ఉద్దేశంతోనే ప్రత్యేక తెలంగాణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఉద్యమాలలో పాల్గొంటే తెలంగాణ తొలి దశ ముఖ్యమంత్రిగా దళితున్ని ముఖ్యమంత్రిగా చేస్తానన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు తానే ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ రాష్ట్రాన్ని తన కుటుంబ పరిపాలనగానే భావించి వారి యొక్క కుటుంబం బాగుపడిందే తప్ప ఎన్నో భూ కబ్జాలకు పాల్పడదరమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు బాగుపడ్డారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉసురుతోనే బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండా అయిందని రానున్న రోజుల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని పలువురు తెలియజేస్తున్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎటువంటి ఎన్నికలలో కూడా పాల్గొనవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బి.ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసే ఏ ఒక్క ఓటరు కూడా లేదని పది సంవత్సరాల పరిపాలన సమాప్తం అయింది ఇక తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన సాగుతుందని గత ప్రభుత్వ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఉబ్బిలో కూర్చి పెట్టిందని గత ప్రభుత్వ పరిపాలన వలనే తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయిందని పలువురు తెలియజేస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించినటువంటి ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనను చూసి సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల నుంచి సజావుగా సాగింది అని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనకి వస్తే ఇచ్చినటువంటి హామీలను సజావుగానే నిర్వహించే ప్రయత్నంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేస్తున్నారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో మూడవసారి విడతగా జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక కాంగ్రెస్ సర్పంచ్లను గెలిపించుకొని వారి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసే విధంగానే కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేస్తున్నారు రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా అవ్వడం ఖాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కొడుకు కూతురు అల్లుడు తాను తెలంగాణ రాష్ట్రాన్ని దోసుకు తిన్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆక్రందల ఉసురు ముట్టి పది సంవత్సరాలు పరిపాలనను అనుదెక్కిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడమే కాకుండా రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఉండబోదని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఆక్రందనలు తెలియజేస్తున్నారు

# సెమినార్ లో ప్రతిభ కనబరిచిన ఏడుగురికి బ్లాక్ బెల్ట్స్

– కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీ చేతుల మీదుగా ప్రధానం




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

తైక్వాండో సెమినార్ లో ప్రతిభ కనబరిచి ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ లు సాధించారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ కుమార్ తెలిపారు. శనివారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పుంసే సెమినార్ నిర్వహించడం జరిగిందని, ఈ సెమినార్ లో ప్రతిభ కనబరిచిన మంగళగిరి శ్రీనివాస్ (సుద్దాల), రాచకొండ విజయసింహచారి (నాంపల్లి), అవధూత రజినీకాంత్ (వేములవాడ), దండుగుల తిరుపతి, దండుగుల దేవయ్య, దండుగుల శంకర్, లోలపు రాజు (నాంపల్లి)లకు కొరియన్ ఎంబసీ మెంబర్, ఇంటర్నేషనల్ రెఫ్రి, మాస్టర్ వాన్ యంగ్ లి బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్ ప్రధానం చేశారని సంతోష్ కుమార్ తెలిపారు. బెల్టులు సాధించిన ఏడుగురిని కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీ తోపాటు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరిలు అభినందించారు.

# శివంపేట మండలం లోస్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 13**

మెదక్ జిల్లాశివ్వంపేట్ మండలంలోని పలు గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నాడు శివంపేట మండలంలోని పిల్లుట్ల రత్నపూర్ గ్రామాల పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగిందని

పిల్లుట్ల గ్రామం అభివృద్ధి చెందాలి అంటే గ్రామ ఓటర్లు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీ గౌడ్కి మద్దతుగా ర్యాలీ నిర్వహించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు అనంతరం

రత్నపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆంజనేయులు ముదిరాజ్ మద్దతుగా ప్రచారం నిర్వహించి రింగ్ గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు..గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగేలా నేను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు..



ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లలో వెలుగులు నింపిందని అన్నారు..గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని గ్రామస్తులను కోరారు..“కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది.. మీ సంక్షేమమే మా లక్ష్యం” అని అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుసతీష్,శంకర్,మహేష్,నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# ఆలయ పరిసరాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ

– చెత్తాచెదారాన్ని తరలించిన మున్సిపల్, దేవాలయ శానిటేషన్ సిబ్బంది

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శనివారం జెసిబి సహాయంతో తొలగిస్తూ, తొలగించిన వ్యర్థాలను ఆలయ,మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ట్రాక్టర్ లలో తరలించారు. రాబోయే రోజుల్లో సమ్మక్క సారక్క అమ్మవార్ల జాతరకు ముందుగా రాజన్న ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రోడ్లు, ఆలయ ప్రాంగణం శుభ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డు

– రాహుల్ గాంధీ ద్వారా రిజర్వేషన్లు
– జాతీయ స్థాయి పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 13**



ఓబీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ ప క్రియా ద్వారా సాధించేందుకు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం నడిపేందుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో వ్యూహరచన జరుగుతుందని ఓ బి సి ఉద్యమకారులు తాడూరి శ్రీమన్నారాయణ తో పాటు గుంటి స్వరూప కృష్ణ మల్లికార్జున హసీనా తెలిపారు శనివారం న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం సందర్శించి జాతీయ స్థాయిలో ఓ బి సి ఉద్యమం ఆవశ్యకతపై ఏఐసిసి అగ్ర నాయకులకు వివరించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీమన్నారాయణ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వము లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై అసెంబ్లీ గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి బిల్లు పంపిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టలేదని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లు పై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించాలని ఏఐసిసి పెద్దలను కోరినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు రాష్ట్రపతికి పంపిన బిసి బిల్లును బిజెపి భాగస్వామ్య ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు 42% రిజర్వేషన్లపై పార్లమెంట్లోప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు బీసీ ప్రధానమంత్రి అయిన మోడీ 50% బీసీ సీలింగ్ను రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించాలని శ్రీమన్నారాయణ డిమాండ్ చేశారు ఓబీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందని ఈ బి.సి రిజర్వేషన్ వర్తింప చేయడం ద్వారా అర్థమైనట్లు పేర్కొన్నారు రాహుల్ గాంధీ భారత్ జో దో యాత్రలో భాగంగా రాజ్యాంగం ప్రకారం సంపదలో ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాలలో ఎవరి వాటవారికి ఇచ్చేందుకు రవి ముందుకు రావడం అర్హనీయమని అన్నారు రాహుల్ గాంధీ ద్వారానే ఘట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో ఓబీసీ రిజర్వేషన్ల సాధన జరుగుతుందని భారత ప్రజలు ఎదురుచూస్తున్నట్లు వారి విశ్వాసం వ్యక్తం చేశారు

# ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకోకుంటే నేరస్తులు



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 13:**

ఎస్సీ, ఎస్టీ లు ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయకుంటే సెక్షన్ 4 కింద పోలీసులే నేరస్తులు అవుతారని ఎమ్మార్పీఎస్ అగ్రనేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలిపారు. ఎన్టిపిసి పిటిఎస్ లో శనివారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను కలిసి మాట్లాడారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కోదాడ పోలీసుల లాకప్ లో కర్ల రాజేష్ మృతి చెందాడని తెలిపారు. ఎస్సీ లపై జరుగుతున్న దాడుల గురించి పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చిలుకూరి ఎస్సై, కోదాడ ఎమ్మెల్యే, కోదాడ డిఎస్పీలు కలిసి రాజేష్ ను చిత్ర హింసలు చేశారని ఆరోపించారు. నిందితులైన పోలీసులపై చర్యలు తీసుకునేలా ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కు మందకృష్ణ మాదిగ వినతి పత్రం అందజేశారు.

# ఎదులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మేనక లక్ష్మణ్ విజయం ఖాయం

– కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్
– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 13**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ ఎదులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్, విజయేందర్ రెడ్డి లో మాట్లాడుతూ గతలో సర్పంచిగా చేసి ఎంతోఅభివృద్ధి చేశావని ప్రస్తుతం ఈనెల డిసెంబర్ 17న స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మేనక లక్ష్మణ్ విజయం ఖాయమని గ్రామంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి వార్డు నెంబర్ నుంచి మొదలుకొని సర్పంచి పీఠాన్ని కైవసం చేసుకుంటామని ముఖ్యమైన సమస్య మా గ్రామానికి సరిగా రోడ్డు సౌకర్యం లేదని మేం గెలిచిన వెంటనే కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి స్వయాసాకురాలతో ముందుకు సాగుతామని ప్రజలు మా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామని కల్లబొల్లి మాటలు చెప్పి బిఆర్ఎస్ పార్టీ కాదని చెప్పిందే చేస్తాం చేసేది చెప్తాం మొన్న మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90% సర్పంచులు విజయం సాధించిన విషయం మీ అందరికీ తెలిసిన విషయమే ఈనెల 17 తారీఖు నాడు జరగబోయే ఎలక్షన్లలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గతంలో కాంగ్రెస్ పరిపాలనలో తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా 10 సంవత్సరాల లో ఎదులపల్లి ఎటువంటి గ్రామ అభివృద్ధి చెందలేదని వారు తెలియజేశారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ఎట్టకేలకు సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడంతో స్థానిక సర్పంచ్ గా మేనక లక్ష్మన్ను పిలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పార్టీ అభ్యర్థి అయినటువంటి వారిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గా గౌడ్ విజయేందర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు

# సీనియర్ రిపోర్టర్ మన్నన్ ను పరామర్శించిన చల్మెడ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఎంఏ మన్నాన్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు నీరటి మల్లేశం, వాసాల శ్రీనివాస్ ఉన్నారు.

# కుందుర్పిలో వెలసిన అతి పెద్ద కొండ చరిత్ర....

**-మొదటి పాల్యేగాడు కోనేటి నాయుడు.**
**-రాయదుర్గం హండే రాజును తరిమికొట్టిన కొ.నాయుడు.**
**-బీజాపురము సుల్తాన్ కు పెనుగొండ గ్రామాన్ని స్వాధీనం చేసిన.కొ.నా.**
**-1652లో సుల్తాను కుందుర్పి గ్రామాన్ని కొ.నా.కు బహుమానంగా ఇచ్చారు.**
**-1800లో బళ్లారి వారి అధీదనంలోరాయలసీమ జిల్లాలు వెళ్ళాయి.**
**-అనంతపురం జిల్లా బళ్లారిలోని ఇతిహాసిక కథలలో నేతి, రఘురాం రచయిత రచనలును చరిత్ర చే వెల్లడి....**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో చరిత్రలో మరి ఎక్కడ లేని విధంగా అతి పెద్ద కొండ చరిత్ర కలదు. కుందుర్పి మండలం చరిత్రకు ప్రతి రూపంగా నిలిచినది. అనంతపురం జిల్లా ఇతిహస కథలు కర్ణాటకలోని బళ్ళారిలో కన్నడ రచయిత నేతి, రఘురాం, తెలుగులోకి అనువదించిన రచయిత దేవరాం తెలియజేసిన చరిత్ర వివరలులోకి వెళితే ఇలా. కుందుర్పి అను గ్రామం



అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం తాలూకాలోని కలదు. ఇది కళ్యాణదుర్గం తాలూకాలో నైరుతి మూలన వుంది కుందుర్పి గ్రామం. ఈ గ్రామం చెంతన వున్న పెద్ద కొండ సుమారు పదులు సంఖ్య లో విస్తీర్ణం ఎకరాల్లో వ్యాప్తి చెందినది, సముద్ర భూమట్టానికి 3,000 అడుగుల ఎత్తులో గిరి ఉంది. ఈ కొండ ఒకవైపు ఎటు వాలుగా లేక గొడవలే చాలా చక్కగా చూడముచ్చటగా కలదు.ఒక పల్లె గాడు గరిడీ కొండపైన అక్కధ కోటను కట్టియుండెను. ఆ కోటలో ఇప్పుడు పాడబడినది దాని గుర్తులు నేటికీ ఇప్పటికీ మనము చూడవచ్చును. ఈ గ్రామమున వుండిన పాళ్యగాడులో కోనేటి నాయుడు మొదటివాడు చెప్పవచ్చు. ఈ కోనేటి నాయుడు కర్ణాటకలోని బీజాపురంలో వున్న సుల్తాన్ కు పెనుగొండ గ్రామమును స్వాధీనం చేశాను. తద్వారా బీజాపూర్ సుల్తాను చాలా సంతోషించి కుందుర్పి గ్రామమును కోనేటి నాయుడికి బహుమానంగా 1652 లో విచ్చేసెను. అప్పటినుండే ఈ గ్రామం కొనేటి నాయునికే స్వాధీనంలో ఉండెను. కోనేటి నాయుడు పెనుగొండ నుండి వచ్చినప్పుడు పెనుగొండ యందు ఉన్న విగ్రహాలను పెక్కింటిని తనతో కూడా తీసుకొని పోయెను. ఆ చుట్టూ ముట్టు గ్రామాలలో నందు జనులు దేవాలయములను కట్టించినప్పుడు కుందిర్పి నుండి విగ్రహములను తీసుకొని పోయి ప్రతిష్ట చేయుచుండిరి. కళ్యాణదుర్గం నకు సుమారు 40కి,మి దూరంలో రాయదుర్గం గ్రామం వెలిసింది. అది ఆనాడు బళ్లారి జిల్లాలోనిది. పూర్వం పల్లె గాడు ఉండెను. పల్లె గాడు ఒక చిన్న రాజు ఉండేవారు. అతనికి అదే గ్రామంలో వున్న మరొకరుతో కలహం కలగెను. అప్పుడు ఎదురు కచ్చిదారు కోనాటి నాయన సహాయమును కోరారు. ఇతని సాయం చేయమని రాదుర్గమున ఉన్న పాల్యె గాడిని పారద్రోల వలనని వారు తలచి ఉందరి. ఆ ప్రకారం కోనేటి నాయనికి జాబును వ్రాసిరి. అతడు ఇదే సహాయమని సంతోషంతో సమ్మతించెను. పిదప కోనేటి నాయుడు తన సైన్యంతో కుందర్పి నుండి రాయదుర్గంనకు ప్రయాణమయెను. కోనేటి నాయుడు రాయదుర్గమును చేరి ఆ పాల్య గాడీని సులభంగా హండే రాజును పారద్రోలెను. అప్పటినుండి రాయదుర్గమును కొట కోనేటి నాయిని పాలయ్యెను. 1800 ప్రాంతంలో నిజాం రాజులు కం బ్రిటిష్ ధరలతో కుదరచుకున్న ఒప్పందం ప్రకారం నేటి రాయలసీమ కర్ణాటకలోని బళ్లారి వారి ఆధీనంలోకి వెళ్ళింది. 18 81 డిసెంబర్ 28న అనంతపురం జిల్లా ఏర్పాటు చేశారు. అప్పటివరకు బళ్లారి జిల్లాలోని అనంతపురం ఉండేది.

బాలులరా ఈ చరిత్ర తిలకించారుకదా.ఇద్దరు కలహ ఇంచినందున మూడవ వానికి లాభమైనది. కనుక మీరు ఎప్పుడు ఒకరితో మరొకరు కలహం ఇవ్వకూడదు. అందువల్ల మీకు నష్టమే కానీ లాభం లేదు అని ఈ కొనేటి నాయుడు ,హండే రాజు, బిజాపుర సూల్తన్ రాజులు ప్రత్యేక ను నిశితంగా పరిశీలించినాము. కథ సారాంశంను కలహం పై గమనించి గుర్తించాల్సి ఆవశ్యకత మనందరిపై ఎంతైనా వుంది.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 54వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో లితాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి కుసరి అనిల్ పంబల రాము బోడ్ల జగదీష్ %ఖీజూ% ఛైర్మెన్ గుమ్ముల అంజయ్య దుమాల రాజ్ కుమార్ శరత్ రావు,కోరే గంగమల్లు ప్రభత్ సింగ్ ఠాగూర్ కూతురు రాజేష్ క్యాదసు నవీన్ అహమ్మద్ రామకృష్ణ రెడ్డి జి.వేణు ఏనుగుల రాజు గట్టు రాజు ఈశ్వర్ గౌస్ జంగిలి శశి చిట్ల మనోహర్ రహీం తదితరులు పాల్గొన్నారు.



# గోవింద నామస్మరణలతో మార్మోగిన శ్రీవారి క్షేత్రం.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోవిందనామాలతో ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. క్యూ కాంప్లెక్స్ లో వేదికపై భగవద్వాణి శిష్య బృందం వారిచే పారాయణం చేసి భగవద్గీత



భక్తులకు కనువిందుగా జరిగింది. భక్తులకు రెండు గంటలపాటు భగవద్గీత పారాయణం ఆలకించిన భక్తులు శ్రీవారి దర్శనం చేసుకునే ప్రతి భక్తునికి మొదట భగవద్గీత పారాయణం వినే అవకాశం కలిగినందుకు భక్తులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.శ్రీవారి నిత్య కళ్యాణం లో 88 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# రైతు బజార్ ఏర్పాటు చేయాలి




రైతు బజారు కోసం అనకాపల్లి నెహ్రూ చౌ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి రిలే నిరాహార దీక్ష శిబిరం నేటికీ 15వ రోజుకు చేరుకుంది సంబంధిత అధికారులు స్థానిక నాయకులు ఎటువంటి స్పందన లేదు రైతుల ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం రైతు బజార్ ఏర్పాటు చేయాలి కూటమి 15వ రోజు దీక్ష శిబిరాని కి ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు వారి యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బొట్టా చిన్ని యాదవ్ ప్రధాన కార్యదర్శి
ఆళ్ళ ప్రవీణ్ కుమార్

మాజీ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజు నట భూషణ్ శోభన్ బాబు సేవా సమితి చైర్మన ముగడ అప్పారావు ఆమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు అడ్లబోయిన నారాయణరావు యల్లపు రామశేషు, పట్నాయకుని రామోజీ, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం లో గుంతల రోడ్లకు మహర్దశ : బత్తుల ఏడుకొండలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి 18 నెలల అవుతున్న కాలంలోనే గుంతల రోడ్లకే మహర్దశ పట్టిందని, గుంతలు లేని రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయటం జరిగింది. అనంతరం రోడ్లు ఎక్కడైతే అధ్వానంగా ఉన్నాయో వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి అప్రోచ్ రోడ్లకు నిధులు మంజూరు చేయించారు. నిధులను ఎర్రబాలెం నుండి మండాది వరకు అప్రోచ్ రోడ్డుని పూర్తి చేయించుటకు 2 కోట్ల 79 లక్షల రూ.లు మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి, అదేవిధంగా అప్రోచ్ రోడ్డుకి నిధులు మంజూరు విషయంలో సహకరించిన నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి కి, నిధులు మంజూరు చేసిన



పంచాయతీరాజ్ &గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి,
నిధులు విడుదలకు సహకరించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేశారు. మాచర్ల కు వచ్చిన నిధులలో ఎర్రబాలెం – మండాది అప్రోచ్ రోడ్డు కి అధిక ప్రాధాన్యత ఇచ్చి 2.79 కోట్లు కేటాయించినందుకు పట్లవీడు గ్రామ ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు తెలిపారు.
ఇట్లు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు
బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు)
పట్లవీడు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో భేటీ అయిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి



పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ తో మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, ముఖ్యంగా రహదారి నిర్మాణాల కోసం సుమారు 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. అలాగే కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదనంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు నాయకుల మధ్య సుమారు ఒక గంట పాటు సుదీర్ఘంగా చర్చ జరిగింది.పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

# ప్రతి శనివారం దాతల సహాయంతో మహా అన్న ప్రసాద కార్యక్రమం

**●శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా శెట్టి శంకర్ బాబు ధర్మపత్ని లక్ష్మీ కుమారి, ఆతుకూరి మురళీకృష్ణ రావు ధర్మపత్ని విజయ కుమారి కుమార్తె గౌరీ సుమేధ, చిట్టి ప్రోలు. ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ధనలక్ష్మి శ్రీ వాసవి ఆర్య భవన్ మంగళగిరి, ఒక దాత సహాయంతో, కీర్తిశేషులు ఊటుకూరి వెంకటసుబ్బయ్య ధర్మపత్ని భ్రమరాంబ కుమారుడు సత్యనారాయణ ఈ దాతల సహాయంతో 300



మందికి అన్న ప్రసాద భోజనాలు సహకారం అందించారు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళ కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, సూరే గీత, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, మద్దు హైమావతి, పల్లా పద్మ, చింతల శారద, ఆతుకూరి అంజిని, గుండా ప్రసన్న, నాళం ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికల పోలింగ్ కు రంగం సిద్ధం

- ●14న పోలింగ్
- ●పది మండలాలు... 182 గ్రామాలు..



సిద్దిపేట జిల్లాలోని అక్బర్పేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూరు, దుబ్బాక, మీర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, తొగుట కలిపి మొత్తం10 మండలాలలో 182 గ్రామాల్లో ఆదివారం రెండవ విడతగా ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ మేరకు పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడించారు. 182 గ్రామాల్లోని 10 గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరగగా మిగిలిన 1072 గ్రామాల్లో పోలింగ్ జరగనున్నది. 1644 వార్డులకు సంబంధించిన వాటిలో 273 వార్డులకు ఏకగ్రీవ ఎన్నికలు జరగగా మిగిలిన 1371 వార్డులలో ఎన్నికలు జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రిసెండింగ్ అధికారులు 1973 మరియు అదనపు ప్రిసెండింగ్ అధికారులు 2436 మొత్తం 4409 అధికారులకు 1644 పోలింగ్ స్టేషన్ గాను ర్యాండమైజేషన్ ప్రక్రియ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,

జిల్లాలో రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని అర్హులైన ఓటర్లందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఓటర్లను కోరారు. ఎన్నికలు జరగనున్న ప్రాంతంలో పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందని, అలాగే పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ధనుర్మాస మహోత్సవాల... ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన..గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ●భక్తులకు సౌకర్యవంతంగా ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు చేపట్టాలి:ఎమ్మెల్యే రాము
- ●స్వామివారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి:ఎమ్మెల్యే రాము



భగవంతుడి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.

గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన జగన్నాథపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాకర్ల వీధిలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయాల్లో జరుగునున్న వార్షిక ధనుర్మాస మహోత్సవాల ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రాజేంద్రనగర్లోని తన స్వగృహంలో శనివారం ఉదయం, ఆలయాల కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా, దేవాదాయ శాఖ అధికారులు ఉత్సవాల వివరాలను తెలియజేశారు. ఈనెల 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని... అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.

అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... ఈనెల 16వ తేదీన ప్రారంభమై జనవరి 14వ తేదీ వరకు జరిగే వార్షిక ధనుర్మాస మహోత్సవాల ఆహ్వాన పత్రికలను నేడు ఆవిష్కరించుకోవడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.

వైష్ణవ సాంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ధనుర్మాస ఉత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, దేవదాయ శాఖ కందుల గోపాలరావు... శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ లింగం శివరాం ప్రసాద్, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం కమిటీ చైర్మన్ అంగడాల సతీష్, వేద పండితులు వేదాంతం అప్పలాచారి, ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కోసం జేఏసీతో జతకట్టిన వైసిపి

- ●తీవ్ర రూపం దాల్చిన ఆందోళనలు
- ●ఎనిమిదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు





**ఒంటిమిట్ట, తెలుగు వెలుగు న్యూస్, డిసెంబర్ 13:**

ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోని కొనసాగించాలని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జతకట్టింది. గత ఎనిమిది రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు వైసిపి జతకలచడంతో ఆందోళన కార్యక్రమాలు తీవ్ర రూపం దాల్చాయి. శనివారంతో ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకల నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఎనిమిదో రోజు చేరాయి. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఆకే పాటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రెవెన్యూ డివిజన్లను జిల్లా కేంద్రాలుగా వైసీపీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లాలో కడప జిల్లాగా అన్నమయ్య జిల్లాలుగా విభజించిందన్నారు. పరిపాలన సౌలభ్యం ప్రజలకు అందుబాటులో పాలన జరగాలని ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో వైసీపీ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లాలో ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కలుపుతూ ప్రకటన చేయడం శోచనీయమన్నారు ఒంటిమిట్టకు కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం కడప కుప్రజలు నిత్యం వ్యాపార అవసరాలకుప్రభుత్వ కార్యాలయాల పనుల నిమిత్తం వెళ్తుంటారన్నారు. రాయచోటి జిల్లాలో ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల నుంచి వెళ్లాలంటే 100 కిలోమీటర్లు వయ ప్రయాసాలకు ఓర్చి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి వెంకట శేషారెడ్డి సుబ్బరాయుడు షేక్ మహమ్మద్ రఫీ సుబ్బ నరసయ్య చంద్రశేఖర రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్ష ఉపాధ్యక్షులు భావనాసి రామదాసు, పాటూరు గంగిరెడ్డి, బిజెపి నాయకులు శివరాజు, రఘురామిరెడ్డి, ఆర్ఎం చంద్ర సుధాకర్ రెడ్డి, శిరిపిరెడ్డి సుబ్బారెడ్డి, చెన్నం రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవా రంగంలో వాసవి క్లబ్ ముందంజ : విసిఐ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మేడం నాగేశ్వరావు



రాష్ట్రంలో ఎన్నో సేవా సంస్థలు ఉన్నాయని సేవా రంగంలో వాసవి క్లబ్ ముందంజలో ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మేడం నాగేశ్వరావు అన్నారు. శనివారం వాసవి క్లబ్ జోన్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు నిర్వహించిన జోన్ సోషల్ సంబరాల కార్యక్రమానికి మేడం నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలకు జోన్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేడం నాగేశ్వరావు మాట్లాడుతూ.. 1961వ సంవత్సరంలో స్వర్గీయ కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్త10 మంది సభ్యులతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం 32 దేశాలలో లక్ష మంది సభ్యులతో కుల మతాలకతీతంగా 100 కోట్లతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వాసవి క్లబ్ లో సభ్యుడు నిరుపేద అయి అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రూ 25 వేలు దహన సంస్కారాలకు అందజేస్తుందని అన్నారు. చిరు వ్యాపారులకు రూ25వేలు, విద్యార్థులు చదువు నిమిత్తం రూ 50వేలు వడ్డీ లేకుండా రుణాలు అందజేస్తుందని తెలిపారు. అనంతరం జోన్ పరిధిలోని వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు దుశ్శాలతో సత్కరించి మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనాశి రవితేజ, బత్తుల వీర బ్రహ్మం, బచ్చు రాజ్ కుమార్, ఆర్ఎస్ చుండూరు సత్యనారాయణ, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరువీధుల వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తప్పిదాల వల్లే బీఆర్ఎస్ కూటమి ఓటమి

## సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ సిపిఎం నేతల ఆరోపణలు



భద్రాచలం తెలంగాణ టూరిజం హోటల్లో బీఆర్ఎస్ పార్టీ మరియు సీపీఎం పార్టీ సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించాయి. ఈసమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు ఎన్నికల అధికారుల తీవ్ర తప్పిదాల కారణంగానే బీఆర్ఎస్ పార్టీకి భద్రాచలం సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎదురైందని ఆరోపించారు.

ముఖ్యంగా ఓటర్ స్లిప్పులు ప్రజలకు పంపిణీ చేయకపోవడం వల్ల చాలా మంది ఓటర్లకు తమ ఓటు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ కారణంగా భద్రాచలం గ్రామ పంచాయతీలో 40 వేలకు పైగా ఓట్లు ఉండగా కేవలం19 వేల ఓట్ల పైచిలుకు పోలు కావడమే నిదర్శనమని కూటమి నేతలువారు తెలిపారు.

అదేవిధంగా, అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో విపరీతంగా డబ్బు పంపిణీ చేసారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నేతలు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, గడ్డం స్వామి, బాల నర్సారెడ్డి పాల్గొనగా, బీఆర్ఎస్ పార్టీ అకోజు సునీల్ కుమార్, పూర్ణ తదితర నాయకులు హాజరయ్యారు.

# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్.వార్డు సభ్యులను మీడియా ద్వారా పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే డా,,తెల్లం వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య.



ఈనెల 11వ తేది న జరిగిన భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన భద్రాచలం సర్పంచ్ పూనెం. కృష్ణ మరియు వార్డ్ మెంబర్లను మీడియా ద్వారా పరిచయం చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొ దెం. వీరయ్య
మాజీ ఎమ్మెల్సీ బాలసాని. లక్ష్మీనారాయ యణ.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి ,

- ●బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించండి,
- ●భీమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి,,





భీమారం గ్రామ సర్పంచ్ గా, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని భీమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి- తిరుపతి ప్రజలను కోరారు. గ్రామంలోని రావిచెట్టు వాడ, పోతనపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు, కుల సంఘాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా కార్యదర్శిగా సురావు బాబురావు నియామకం

- ●రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు



తెలంగాణ రైతు రక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఆదేశాల మేరకు సురావు బాబురావును హనుమకొండ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ అధికారికంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు సుకినే సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు హింగే రవీందర్ పాల్గొన్నారు.ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, ముఖ్య సలహాదారు సుకినే సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు హింగే రవీందర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీసీలను నయవంచన చేసిన మూడు పార్టీలు

- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం
- బీసీ పొలిటికల్ ఫ్రంట్

42శాతం బీసీ రిజర్వేషన్లకు మూడు పార్టీలు మాటల్లో మద్దతు చేతుల్లో నయవంచన చేశాయని
బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ,బీసీ పొలిటికల్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో
బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షత వహించగా అతిథులుగా విచ్చేసిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టి చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలు నోటితో మద్దతు తెలిపి చేతల్లో నయవంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు

42% రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి బీసీ రిజర్వేషన్లను బొందపెట్టి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నరని ప్రశ్నించారు ..బీసీ రిజర్వేషన్ల పై బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలు ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు 42%బీసీ రిజర్వేషన్ల నుంచి బీసీల విషయాన్ని ప్రక్కదారి పట్టించడానికే గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ , ఖుట్ బాల్ ను తెచ్చారని విమర్శించారుఎట్టి పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు పార్లమెంటు సమావేశాలు ప్రారంభమై 13 రోజులు కావస్తున్న పార్లమెంట్లో ప్రశ్నించాల్సిన కాంగ్రెస్ బిల్లు పెట్టదు మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులు ఒత్తిడి పెంచారు అమలు చేయాల్సిన బీజేపీ పార్టీ బీసీల



రిజర్వేషన్లతో మాకు ఎలాంటి సంబంధం లేదన్నట్టు కాంగ్రెస్ పార్టీ అంశం అన్నట్టు వి కాంగ్రెస్ బిల్లు పెట్టదు మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులు ఒత్తిడి పెంచారు అమలు చేయాల్సిన బీజేపీ పార్టీ బీసీల రిజర్వేషన్లతో మాకు ఎలాంటి సంబంధం లేదన్నట్టు కాంగ్రెస్ పార్టీ అంశం అన్నట్టు మీన్నకున్నారు కాబట్టి ఇంకా పార్లమెంటు సమావేశాలు వారం 10 రోజు కాంగ్రెస్ పార్టీ 14 12 2025న రాహుల్ గాంధీ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఓట్ చోరీపై ఢిల్లీలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉన్న ఇండియా కూడా మీ సభ్యులచే చలో పార్లమెంట్ ముట్టడిలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తున్న సందర్భంగా తెలంగాణ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర మంత్రులు బిల్లు వెళుతున్న సందర్భంగా 48% బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో ఒత్తిడి పెంచి పార్లమెంటు స్తంభింపజేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు నైన్త్ షెడ్యూల్లో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఇంటెలిచాను ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవి సార్లు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లలో ఎన్నికలు నిర్వహిస్తా అన్నారు అది చ బీసీలకు యాడాదికి 20వేల కోట్లు ఇస్తామని చెప్పి కేవలం రెండు సంవత్సరాల్లో 2000 కోట్లు మాత్రమే ఇచ్చారు బీసీ రిజర్వేషన్ల కోసం యువకులు ఆత్మహత్యలు చేసుకున్న కనిపించడం లేదా మొదటినుంచి బీసీలకు చల్లని జీవోలు ఇచ్చి బీసీలను రోడ్డుపాలు చేసినటువంటి వ్యక్తి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మాదిరిగా బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు పార్లమెంటు శీతాకాల సమావేశాలలో మొదలై నేటికీ 13 రోజులు అవుతున్నా పార్లమెంటులో బీసీ బిల్లు పై ఉసెత్తని రాజకీయ పార్టీల భరతం పడతామని హెచ్చరించారు బిజెపి పాలిత ప్రాంతాలలో ముస్లింలు లేరా బీసీ రిజర్వేషన్లు అనగానే బిజెపి ముస్లింల సాకు చెబుతుందని

వి డబ్ల్యూ రిజర్వేషన్లు ముస్లిమ్స్ లేరా అని మహిళా బిల్లులో ముస్లింలను మినహాయించారా అని చెప్పి ప్రస్తావించారు అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీకి ఒక పాలసీ లేదు మన్నుమశానం లేదు అని చెప్పేసి అన్ని రాజకీయ పార్టీలను తూర్పు పట్టిన బిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు చిరంజీవి గారు

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ ఎస్ దుర్గ గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్,బైరు శేఖర్ ,బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ నాయకులు చామకూరి రాజు ,బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్ ,అవ్వరు వేణు ,కవి గౌడ్ , దామోదర్ గౌడ్ ,రాష్ట్ర కార్యదర్శి గోలి గిరి , నాగభూషణం ,అనుమాస సుధాకర్ ,చెన్న శ్రీకాంత్ నేత,లింగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 45 కోట్లతో నిర్మించబోతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ శంకుస్థాపన









**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 13**

45 కోట్లతో నిర్మించబోతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ శంకుస్థాపన చేసిన రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి. పరిగి మండలం నస్కల్ గ్రామంలో 45 కోట్లతో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(%ూుజ%) నిర్మాణ శంకుస్థాపన సాంకేతిక నైపుణ్యత పెంచి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ %ATC( ITI) ఏర్పాటు లక్ష్యం ఈ ప్రాంత విద్యార్థులకు టెక్నాలజీ సంబంధించిన కోర్సులు అందించాలి, ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ATC కళాశాలలను ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా 45 కోట్ల రూపాయలతో పరిగి నియోజకవర్గానికి సంబంధించిన టువంటి ఏటీసి నస్కల్ గ్రామంలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఏటిసిలో 200 మందికి శిక్షణ అందరికి ఉద్యోగాలు పెద్ద కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది.రెండు ఎకరాలలో నిర్మిస్తున్న ATC భవనంలో అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉంచుతామని విద్యార్థులు నైపుణ్య కోర్సులు నేర్చుకున్న తర్వాత మన సమీపంలో నిర్మిస్తున్న లగచర్ల పారిశ్రామిక వాడల్లో పని చేయుటకు కూడా ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు.భవిష్యత్తులో నైపుణ్యత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని కావున ఇలాంటి కళాశాలలో ఏర్పడినప్పుడు పిల్లలను చేర్పించి భవిష్యత్తు కొరకు నిర్ణయం తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. పరిగి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ రోడ్ల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చొరవతో ప్రత్యేక అభివృద్ధి జరుగు తుందని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి పరిగి నియోజకవర్గంలో జరుగుతుందంటే దానికి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కృషి ఎంతో ఉందని ఇలాంటి ఎమ్మెల్యేలను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు.

రాబోయే రోజుల్లో మరిన్ని విధులు ఏర్పాటు చేసి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తు లో పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రస్తుతం అప్ప నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రహదారి వికారాబాద్ షాద్నగర్ పట్టణాలకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.వివేక్ వెంకట స్వామి రాష్ట్రంలో సుపరిచితులు వెంకట్ స్వామి దేశ రాజకీయాల్లో సుపరిచితులు

వర్కర్స్ వెల్ఫేర్ యూనిటి లు ఏర్పాటు చేయడం జరిగింది.పార్టీ కోసం అన్ని విధాలుగా దానం చేసిన కుటుంబం వివేక్ కుటుంబము పారిశ్రామికరణ వైపు ప్రపంచం అడుగులు వేస్తున్న సందర్భము లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీఐ కళాశాల లను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని దాని ద్వారా విద్యార్థులకు ఉపాధి కలిపించించాలని లక్ష్యం తో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.అదేవిధంగా రోడ్లు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద యెత్తున సంస్కరణలు చేపట్టింది.ORR నుండి లగచార్ల వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అధునాతన రోడ్డు సౌకర్యం కల్పిస్తాం. RRR రోడ్డు నిర్మాణం తెలంగాణ లో మరో నూతన శకాని నిర్మిస్తుంది ఈ ప్రాంతానికి రైల్వే లైన్ ఏర్పాటు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మన ప్రాంత ప్రజలకు రైల్వే లైన్ రాబోతుందని తెలిపారు.

## 45 కోట్లతో నిర్మించబోతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు శంకుస్థాపన

**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 13**



45 కోట్లతో నిర్మించబోతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(%ూుజ%) శంకుస్థాపన చేసిన రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్యే డా" టి.రామ్మోహన్ రెడ్డి.అనంతరం వారికి పూలమాలవేసి శాలువాతో సన్మానించిన నస్క గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్. నస్కల్ గ్రామంలో 45 కోట్లతో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ శంకుస్థాపన సాంకేతిక నైపుణ్యత పెంచి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యం ఈ ప్రాంత విద్యార్థులకు టెక్నాలజీ సంబంధించిన కోర్సులు అందించాలి , ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో %ూుజ% కళాశాలలను ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా 45 కోట్ల రూపాయలతో పరిగి నియోజక వర్గానికి సంబంధించినటువంటి ఏటీసి నస్కల్ వద్ద నిర్మిస్తున్నామని తెలిపారు.

## కబడ్డీ విన్నర్స్ కు బహుమతులు అందజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యుబ్

**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 13**



పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల్ గడ్డ విద్యా అరణ్య పూరి వారియర్స్ పెట్టిన కబడ్డీ పోటీలలో విన్నర్స్ రన్నర్స్ ప్రైసెస్ అందజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యుబ్.శనివారం జరిగిన కబడ్డీ పోటీల్లో 11 జట్టులతో జరిగిన టోర్నమెంట్ విజేతగా నిలిచిన న్యూ బ్రిలియంట్ స్కూల్, రన్నర్స్ గా కొడంగల్ కింగ్స్ గా నిలిచారు.వారు మాట్లాడుతూ.. యువకులు మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఆడాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో సర్వర్ ,శ్రీశైలం, వెంకటేష్, మల్లేష్, ముజామిల్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ యువకులు పాల్గొన్నారు.

## రోజా తీరుపై టిడిపి నగరి నేతల ఆగ్రహం ఫ్రస్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ

**తిరుపతి,డిసెంబరు13**

మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహంచెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోం దంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు.

'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని
వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి పోలీసుల మార్గదర్శకాలు జారీ

న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, ÷ర్వర్స్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి

**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 13**



పరిగి మండల పరిధిలోని సోండేపూర్ తండాలో ఎన్నికల ప్రచారం లో భాగంగా సర్పంచ్ అభ్యర్థి నేనావత్ శంకర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండావాసులు నాపై నమ్మకంతో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంచన్ పల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**తెలుగు వెలుగు పరిగి/ డిసెంబర్ 13**

వికారాబాద్ జిల్లా పుడూర్ మండలంలోని మంచన్ పల్లి గ్రామంలో గత నెల శ్రీనివాస్ నాన్నా బ్యాగారి భీమయ్య మరణించడం జరిగింది.మంత్రి వివేక్ వెంకటస్వామి జూబ్లీహిల్స్ ఎన్నికలకో ఉన్నందున పరిగిలో వారి కుటుంబాన్ని శనివారం సందర్శిచడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోదేర్యాన్ని కల్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో సుల్తాన్ పూర్ వెంకటయ్య,ఎర్రగడ్డ పల్లి కృష్ణ ,బుర్కని బాలకృష్ణ,సైదు పల్లి రాములు,రూప్ ఖాన్ పెట్ నర్సిములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 13**

పరిగి పట్టణంలోని బహార్ పేట్ లో లక్ష్మణ్ గురు స్వామి నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ వార్ల రవి,ఆకారపు రాజు,సంపత్ గురు స్వామి,ప్రకాష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సోండేపూర్ తండాలో సర్పంచ్ అభ్యర్థి ప్రచారం

**సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ రాములు**



**తెలుగు వెలుగు పరిగి/డిసెంబర్ 13**

పరిగి మండల పరిధిలోని సోండేపూర్ తండాలో ఎన్నికల ప్రచారం సర్పంచ్ అభ్యర్థి రాములు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సొండే పూర్ తండాలో మేము చేస్తున్నా ప్రచారానికి గ్రామస్తులు భ్రమరతం పడుతున్నారని తెలిపారు. తండావాసులు ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నన్ను గెలిపిస్తే సేవాలాల్ మహారాజ్ గుడికి లక్ష రూపాయల చందా, ఆడబిడ్డ పెళ్లి కానుకగా 5016 రూపాయలు, విద్యార్థులకు రాత్రి వేళలో టూషణ్ ఏర్పాటు,తండాలో సీసీ కెమెరాల అమర్చి వేత, యువతకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వీధిలైట్లు,సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.తిరుపతి,ఎన్. శివకుమార్, ఏ.బద్రు, ఏ.శంకర్,వి. శివ,ఎ.తులసి బాయ్,ఎన్.సీతా భాయ్,బుడ్డి బాయ్,ఉమ్మి బాయ్, జెమినీ భాయ్,రేణుక భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి లో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 13**
హసన్ పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన పిఓలు, ఓపివోలు వచ్చారా అని, పోలింగ్ సామగ్రి పంపిణీ నిర్వహణకు ఏర్పాట్లు, రూట్ల వారీగా వాహనాల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను ఎంపీడీవో సుమన వాణి, మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా బ్యాలెట్ పేపర్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా చెక్ చేశారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ లో ఉన్న పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్





మాట్లాడుతూ రెండో విడతలో హనుమకొండ జిల్లాలో హసన్ పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుందని తెలిపారు. ఈ ఐదు మండలాల్లో 73 గ్రామపంచాయతీలు, 694 వార్డులున్నాయని పేర్కొన్నారు. రెండో విడత మండలాల్లో ఐదు గ్రామపంచాయతీలు సర్పంచ్, వార్డు, ఉపసర్పంచ్ స్థానాలు అన్నీ కలిపి ఏకగ్రీవమయ్యాయని, ఒక గ్రామంలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైందని అన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో జిల్లా లోని 67 సర్పంచి స్థానాలకు , 574 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. రెండో విడతలోని పెద్ద గ్రామపంచాయతీలలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా త్వరగా పూర్తిచేసే విధంగా ఎక్కువ కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రెండు వేలకు పైగా ఓటర్లు ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో ఓట్ల లెక్కింపునకు మూడు కౌంటింగ్ టేబుల్స్ వేసి ఓట్ల లెక్కింపును చెపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీ లతోపాటు మొదటి విడత ఎన్నికలు పూర్తయిన మండలాల్లోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు . ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఐదు మండలాల్లో 18 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామని, అక్కడ మైక్రో అబ్జర్వర్ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.
మొదటి విడత గ్రామపంచాయతీలలో ఒక వార్డు తర్వాత ఒక వార్డు కౌంటింగ్ చేయడంతో కొంత ఆలస్యం జరిగిందని, అలా కాకుండా కౌంటింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా దృష్టిని సారించినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే శిక్షణ పొంది ఉన్నారని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలను నిర్వహిస్తున్నారని తెలియజేశారు.
రెండో విడత ఓట్ల కౌంటింగ్ పై ప్రత్యేక దృష్టిని సారించామని, పెద్ద గ్రామాలైన ధర్మసాగర్, నాగారం గ్రామాలలో ఎక్కువ టేబుల్స్ పెట్టాలని, ధర్మసాగర్ లో ఏడు టేబుల్స్ తో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.
ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి
హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, బిఎల్వో లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీన (ఆదివారం ) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించి సర్పంచ్, వార్డు స్థానాల ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు.
4

# హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా (సర్వైకల్) క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చు

» జిల్లా డిఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 13**
ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా 14 సంవత్సరముల బాలికలకుహెచ్పీవీ (హెచ్ పి వి)వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా వారిని గర్భాశయ ముకద్వార(సర్వైకల్ )క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చునని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు హెచ్ పి వి (హెచ్ పి వి)వ్యాక్సినేషన్ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళల్లో వచ్చే కాన్సర్ లలో ఈ హెచ్ పి వి వైరస్ వలన వచ్చే కాన్సర్ రెండవ స్థానంలో ఉందన్నారు.14 సంవత్సరముల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ కు సంబంధించిన వ్యాక్సిన్ ఇవ్వడం వలనభవిష్యత్తులో మహిళల ఆరోగ్య భద్రత, చికిత్స వ్యయ భారాన్ని తగ్గించడం, మరియు దేశంలో సర్వైకల్ క్యాన్సర్ వలన వ్యాధి ప్రబలత, మరణాలను నివారించడం లో



కీలకమైన అంశం అన్నారు. ఐ సి ఎం ఆర్ 2022 సర్వే ప్రకారం ప్రతి సంవత్సరం 79,103 కొత్త కేసులు నమోదు అవుతుండగా 34,805 మరనములు సంభవిస్తున్నాయనారు. ప్రస్తుతం కేసులు తో పాటు మరనముల సంఖ్య ఇంకా చాలా ఎక్కువగా ఉందన్నారువాక్సిన్ గురించి అవగాహన తో పాటు తల్లిదండ్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు.
జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి డాక్టర్ మహేందర్ మరియు ట్రె నర్ డాక్టర్ భార్గవ్ హెచ్ పి వి వెకేషన్ కాంపెయిన్ గురించి ముఖ్య విషయాలను వివరించారు. హెచ్ పి వి వల్ల వచ్చే గర్భాశయ ముకద్వార క్యాన్సర్, ఇతర హెచ్ పి వి-సంబంధిత కాన్సర్ ల పై వాక్సిన్ ఇచ్చే రక్షణను వివరించారు. 14 సంవత్సరముల బాలికలకు సింగిల్ డోసు షెడ్యూల్ ,పాఠశాల లో వేసే విధానం,మరియు 100% కవరేజ్ సాధించడానికి సమన్వయ చర్యలను వివరించారు. ఆరోగ్య సిబ్బంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కలిసి పనిచేస్తే ఈ హెచ్ పి వి క్యాంపెయిన్ ను పూర్తిగా విజయవంతం చేయవచ్చని డిఎంహెచ్ ఓ తెలిపారు. ప్రస్తుతం సిబ్బంది కి శిక్షణ ఇవ్వడం,యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరుగుతుందని,ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తదుపరి వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి డాక్టర్ మహేందర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్ డాక్టర్ రుబీనా, డాక్టర్ భార్గవ్ , వైద్యాదికారులు,జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, వి సి సి ఎం శిరీష,డిడిఎం ప్రవీణ్ ,సునీల్ జయంతి , విప్లవ్ , జ్యోతి, మురళి పాల్గొన్నారు.

## బావూపేట గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ బత్తిని రవీందర్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 13**
మొదటి విడతలో భాగంగా.., ఈనెల 11వ తేదీన జరిగిన జరిగిన సర్పంచ్ ఎన్నికలలో.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బత్తిని రవీందర్ తన సమీప అభ్యర్థి పై 219 ఓట్లతో విజయం సాధించారు. సర్పంచ్ గా విజయం సాధించిన బత్తిని రవీందర్ ను కాంగ్రెస్ పార్టీ పెద్దలు, గ్రామస్తులు, పార్టీ నేతలు, నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బావూపేట గ్రామ నూతన సర్పంచ్ బత్తిని రవీందర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నా



గెలుపుకు పార్టీలకతీతంగా సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సర్పంచ్ పదవి కాలంలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ రవీందర్ అన్నారు. నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వేములవాడలో నకిలీ నోటు కలకలం మహిళా సంఘం సభ్యులకు చేరిన నోటు

**తెలుగు వెలుగు రాజన్నసిరిసిల్ల,డిసెంబరు13**
వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని పొదుపు మహిళా సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుంచి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు. సంఘం సభ్యుల నుంచి అందిన మొత్తం నగదును శుక్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుంచి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్టు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

# సమ న్యాయానికి న్యాయవాదులు ముందుండాలి

» ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి
» ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 13**
80 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో నూటికి 85 శాతం ప్రజలు సకల అసమానతలతో కూటి కోసం కోట్లాడే దుస్థితిలో ఉన్నారని అలాంటి సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడంలో న్యాయవాదులు ముందుండాలని ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన అభివృద్ధి జరిగి భారత సమాజం అభివృద్ధి చెందినప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు కొంత మంది చేతిలో బందీ అయి మెజార్టీ సమాజం అణచివేయబడి నానాటికి అసమానతలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదుల పోరాటం ద్వారానే సమసమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్ జె శాంసన్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం, సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే లు హాజరవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్, న్యాయవాదులు మేకల సుగుణాకర్ రావు, కిషోర్ అంబేద్కర్, కె రాకేష్, విప్లవ కుమార్, సునంద, చరణ్, హరీష్, జి రామకృష్ణ, పి జగదీష్, వారాల నరసింహారావు, ఎం శ్రీనివాసరావు, పి రామబ్రహ్మం, పిడతల రామ్మూర్తి, జి రామకృష్ణ, డి భవాని, టి లలిత తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

**తెలుగు వెలుగు హైదరాబాద్,డిసెంబరు13**
హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి
తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

# నేడే రెండో విడత పోలింగ్

» జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్
» మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
» హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 13**
రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు




హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు - 961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

## విశాఖపట్టణం అభివృద్ధిక పెద్దపీట

**తెలుగు వెలుగు విశాఖపట్టణం,డిసెంబరు13**
విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‘ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# దళితులకు సామజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**– పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 తెలుగు వెలుగు**

దళిత సమాజానికి సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య తోనే సాధ్యమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలో అడ్వైజరీ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తదితర జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. జై భీమ్, జై సంవిధాన్, జై కాంగ్రెస్ నినాదంతో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చ జరిపారు. దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ఎస్సీ విభాగం సమావేశాలను రాహుల్ గాంధీ, రాజేంద్ర పాల్ గౌతం లు అత్యంత చురుకుగా నిర్వహిస్తూ, దళిత సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువస్తున్నారని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నేషనల్ కమిటీ లో తనను సభ్యుడిగా చేర్చినందుకు రాహుల్ గాంధీకీ వంశీ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. దళిత సమాజానికి న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, రాజ్యాంగం, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకమని స్పష్టం చేసినట్లు తెలిపారు. అలాగే, బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మనుస్మృతి ఆధారిత భావజాలం దేశానికి హానికరమని రాహుల్ గాంధీ హెచ్చరించారని తెలిపారు. అదేవిధంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ %-% విద్య హక్కు రైట్ టు ఎడ్యుకేషన్ అంశంపై తాను ఇదివరకే పార్లమెంట్‌లో మాట్లాడిన విషయం గుర్తు చేశారు. దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య ద్వారానే సాధ్యమని, విద్య హక్కును బలోపేతం చేయకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆలోచనలను ఆధారంగా చేసుకుని దేశవ్యాప్తంగా దళితులను ఐక్యపరుస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చిన రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధిగా దళితుల సమస్యలపై దేశమంతటా తన వంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తానని తెలిపారు.

# ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వాలదే

**– తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతె**



**మందమర్రి, డిసెంబర్ 13 తెలుగు వెలుగు**

ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వాలదేనని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో వైద్యం క్రమంగా వాణిజ్య రూపం దాల్చుతోందనీ, ప్రైవేటు ఆసుపత్రుల ఖర్చులు సామాన్య ప్రజలకు అందని స్థాయికి చేరాయన్నారు. అనారోగ్యం వస్తే అప్పుల పాలవడం, ఆస్తులు అమ్ముకోవడం వంటి దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఈ పరిస్థితికి పరిష్కారం బలమైన ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మాత్రమే అని తెలిపారు. అందరికీ ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వాల కర్తవ్యం అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకలని, కానీ చాలాచోట్ల వైద్యులు, సిబ్బంది కొరత, ఔషధాల లేమి, మౌలిక సదుపాయాల లోపం కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను వెంటనే ప్రభుత్వం సరిదిద్దాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్మిక వర్గం ఆరోగ్యం మరింత కీలకమని, అసంఘటిత రంగ కార్మికులు ప్రమాదకరమైన పనుల్లో పాల్గొంటున్నా సరైన వైద్య భద్రత వారికి లేదన్నారు. ఉద్యోగ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు, ఆరోగ్య బీమా, నిరంతర వైద్య పరీక్షలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు. కార్మికుడి ఆరోగ్యం కాపాడితేనే ఉత్పత్తి పెరుగుతుందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర విద్యార్థి నాయకుడు లింగపెల్లి అభిలాష్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ పట్టిన పీడ

**-రాహుల్ గాంధీ ద్వారా రిజర్వేషన్లు తద్యం**
**-జాతీయ స్థాయి పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం**
**-ఓబీసీ నేత తాడూరి శ్రీమాన్..**




**తెలుగు వెలుగు ప్రతినిధి:న్యూఢిల్లీ,డిసెంబర్ 13**

–ఓబీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ ప క్రియా ద్వారా సాధించేందుకు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం నడిపేందుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో వ్యూహరచన జరుగుతుందని ఓ బి సి ఉద్యమకారులు తాడూరి శ్రీమన్నారాయణ తో పాటు గుంటి స్వరూప కృష్ణ మల్లికార్జున హాసీనా తెలిపారు

శనివారం న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం సందర్శించి జాతీయ స్థాయిలో ఓ బి సి ఉద్యమం ఆవశ్యకతపై ఏఐసిసి అగ్ర నాయకులకు వివరించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీమన్నారాయణ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వము లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై అసెంబ్లీ గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి బిల్లు పంపిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టలేదని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లు పై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించాలని ఏఐసిసి పెద్దలను కోరినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు

.. రాష్ట్రపతికి పంపిన బిసి బిల్లును బిజెపి భాగస్వామ్య ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు 42% రిజర్వేషన్లపై పార్లమెంట్లో ప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు బీసీ ప్రధానమంత్రి అయిన మోడీ 50% బీసీ సీలింగ్ను రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించాలని శ్రీమన్నారాయణ డిమాండ్ చేశారు ఓబీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందని ఈ బి.సి రిజర్వేషన్ వర్తింప చేయడం ద్వారా అర్థమైనట్లు పేర్కొన్నారు

రాహుల్ గాంధీ భారత్ జో దో యాత్రలో భాగంగా రాజ్యాంగం ప్రకారం సంపదలో ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాలలో ఎవరి వాటవారికి ఇచ్చేందుకు రవి ముందుకు రావడం అర్హనీయమని అన్నారు రాహుల్ గాంధీ ద్వారానే ఘట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో ఓబీసీ రిజర్వేషన్ల సాధన జరుగుతుందని భారత ప్రజలు ఎదురుచూస్తున్నట్లు వారి విశ్వాసం వ్యక్తం చేశారు

# విభిన్న శైలిలో ప్రచారం

**– గెలుపు బాటలో అశోక్ అన్న...**
**– మెరుస్తున్న ఉంగరం**






**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి, డిసెంబర్ 13,2025.**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో 2300 ఓటర్లు ఉండగా అత్యధిక శాతం ఓటర్లు బి ఆర్ ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అశోక్ అత్యధిక మెజార్టీతో గెలిచే అవకాశం ఉందని, అట్లాగే హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దండలతో మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్ ఆశీస్సులతో అభివృద్ధికి బాటలు వేస్తాడని అక్కడ రాజకీయ విశ్లేషకులు, ప్రజలు యువతి యువకులు భావిస్తున్నారు.. గతంలో రాజకీయ పార్టీల కతీతంగా ప్రజలకు సేవే ధ్యేయంగా, కరోనా కష్టకాలంలో ప్రజలకు అండదండలుగా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేసి ఇల్లంతకుంట మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది, రాచపల్లి గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తాడని ప్రతీ కార్యక్రమంలో ముందుండి అశోక్ ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహించారని, రాచపల్లి నడి ఒడ్డున శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ నిర్మాణానికి బాటలు వేశాడని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవ చేశాడని అతన్ని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాడని రాచపల్లి గ్రామ ప్రజలు చర్చించుకోవడం తో రాచపల్లి లో బుస అశోక్ అన్నా గెలుపు ఖాయం అనేది చర్చించుకుంటున్నారుదీనితో అశోక్ అన్న మిత్రులు ఆనందంలో మునిగి తేలుతున్నారు డిసెంబర్ 17న జరిగే ఎన్నికల్లో అశోక్ అన్న గెలుపు తథ్యమని భారీ మెజారిటీ కోసం ప్రయత్నం చేస్తున్నాడని అక్కడ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

## వినయ్ అన్న గెలుపు అభివృద్ధికి మలుపు





**– పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న అండదండలతో మంత్రి శ్రీధర్ బాబు గారి ఆశీస్సులతో**

**దూసుకుపోతున్న కత్తెర**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓదెల మండలం గుంపుల గ్రామంలో 1900 ఓటర్లు ఉండగా అత్యధిక శాతం ఓటర్లు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సమ్మక్క కుమారుడు వినయ్ అన్న అత్యధిక మెజార్టీతో గెలిచే అవకాశం ఉందని, అట్లాగే విజ్జన్న ఆశీస్సులతో అభివృద్ధికి బాటలు వేస్తాడని అక్కడ రాజకీయ విశ్లేషకులు, ప్రజలు యువతి యువకులు భావిస్తున్నారు.. గతంలో రాజకీయ పార్టీల కతీతంగా ప్రజలకు సేవే ద్యేయంగా ప్రతీ కార్యక్రమంలో ముందుండి వినయ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించారని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవ చేశాడని అతన్ని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాడని గుంపుల గ్రామ ప్రజలు చర్చించుకోవడం చూస్తుంటే గుంపులలో యువ నాయకుడు వినయ్ గెలుపు ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనితో వినయ్ అన్న మిత్రులు ఆనందంలో మునిగి తేలుతున్నారు రెండు మూడు రోజుల్లో జరిగే ఎన్నికల్లో వినయ్ గెలుపు తథ్యమని అక్కడ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# నూతన పార్లమెంట్ ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 తెలుగు వెలుగు**

నూతన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రానికి ముందు నుంచే కుల వివక్ష, అంటరానితనం ఉండేదని, సమ సమాజ స్థాపనకై పాటు పడడంతో పాటు, మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని, రూపుమాపిన సంఘజీవి మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపారు. అలాగే ఆయన సత్యశోధన్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమందికి బాసటగా నిలిచారని, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్తకు సరైన గుర్తింపు బిజెపి ప్రభుత్వం ఇవ్వకపోవడం అంటే బీసీల పట్ల వివక్షగా భావిస్తున్నామన్నారు. జ్యోతిబాపూలేకు సరైన గుర్తింపు ఇవ్వాలంటే నూతనంగా ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, శాఖ పూరి భీమ్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో రాహుల్ గాంధీ





**తెలుగు వెలుగు , హైదరాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13, 2025.**

హైదరాబాద్ వచ్చిన లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ జాతీయ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాహుల్ గాంధీ కి స్వాగతం పలికిన వారిలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

**– ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే**
**– ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు**

ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు.